సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# ఆదివారం అనుబంధం

20.7.2025



## దక్షిణసూర్యుడు

# పుణ్యార్జనలో దక్షుడు

# చైర్మన్‌తో ముఖాముఖి

**సిరియా ఆర్మీ హెడ్క్వా ర్టర్స్పై ఇజ్రాయెల్ దాడి చేయ టంతో పాటు. సా యుధ ఘర్షణలో 250 మంది మృతి చెందారన్న వార్తలు కలచి వేస్తున్నాయి. డ్రూజ్ ప్రజలను కాపాడేందుకు ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందన్న వార్తలు ఏ విధంగా చూడాలి సర్.**

**– మండల వెంకటరమణ, విశాఖపట్నం**

మీరన్నది నిజమే రమణ గారూ.. రెండు తెగల మధ్య సాయుధ ఘర్షణలతో సిరియాలోని స్వైదా ప్రావిన్సు అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో రాజధాని డమాస్కస్లోని సిరియా సైనిక ప్రధాన కార్యాలయంపై ఇజ్రాయెల్ సైన్యం బుధవారం రాత్రి వైమానికి దాడి చేసింది. సిరియా రక్షణ మంత్రిత్వ శాఖ సమీపంలోని సైనిక ప్రధాన కేంద్రంపై నేరుగా వైమానిక దాడిని జరిపింది. ఈ దాడి లో సైనిక కార్యాలయం ప్రధాన ద్వారం పూర్తిగా ధ్వంస మైంది. ఈ దాడిని ధ్రువీకరించిన ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ డ్రూజ్ పౌరులపై సిరియా సర్కారు చేస్తున్న దురాగతాల కు ప్రతీకార చర్యగా పేర్కొంది. “రాజకీయ స్థాయి ఆదేశాల మేరకు చర్య లు కొనసాగుతున్నాయి. అవసరమైన అన్ని అవకాశాల ను మేము పరిశీలిస్తున్నాం” అని ఐడీఎఫ్ స్పష్టం చేసింది. స్వైదా ప్రావిన్స్లో స్థానిక డ్రూజ్ మిలీషియా, సిరియా ప్రభుత్వ బలగాల మధ్య చెలరేగిన ఘర్షణలు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం రద్దుకావడంతో మరింత హింసాత్మకంగా మారాయి. ముఖ్యంగా డ్రూజ్ సామాజిక వర్గంపై హింస పెరిగింది. ఈ దాడుల్లో ఇప్పటి వరకూ 250 మంది మృతి చెందారు. వందల మంది గాయప డ్డారు. ఈ నేపథ్యంలో డ్రూజ్ ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటించింది. దీనికి తోడు తమ సరిహద్దులకు సమీపంలో ఇస్లామిక్ మిలీషియా గ్రూప్ల మళ్లీ కార్యకలాపాలు చురుగ్గా సాగించడంతో ఇజ్రాయెల్ ప్రభుత్వం అప్రమత్తమైంది. సిరియాలో రెండు దశాబ్దాలకుపైగా కొన సాగిన అంతర్యు ద్ధం 2024 డిసెంబరులో బషర్ అల్ అసద్ పదవి నుంచి దిగిపోవడంతో ముగిసింది. సున్నీ ఆధిక్య ప్రభుత్వం ఇప్పుడు సిరియాను పాలిస్తున్నప్పటికీ, మైనారిటీ వర్గాలు, అసద్ అనుచరుల నుంచి నిరంతర వ్యతిరేకత ఎదురవుతోంది. వీటిలో డ్రూజ్ సమూహం తెరపైకి వచ్చింది. ఇటీవల ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ మాట్లా డుతూ.. సిరియా సైనిక బలగా లు వెనక్కు వెళ్లే వరకు వైమా నిక దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. ప్రధాని బెంజమిన్ నేతన్యాహూ కూడా ఉత్తర సరిహద్దుల్లో పరిస్థితిని చక్కదిద్దాల్సిన అవసరం ఉందంటూ డ్రూజ్ వర్గం రక్షణకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. కాగా, సిరియాలో తిరుగుబాటుదారులను అసద్ కుటుంబం చిత్రహిం సలకు గురి చేసి.. అత్యంత దారుణంగా వ్యవహరించిన ఘటనలు అతడు దేశం విడిచి వెళ్లిపోయిన తర్వాత వెలుగులోకి వచ్చాయి. మాజీ అధ్యక్షుడు అసద్ తన పెంపుడు సింహానికి ఖైదీలను ఆహా రంగా వేశాడు సిరియా, లెబనాన్, ఇజ్రాయెల్ ప్రాంతాల్లో విస్త రించిన ప్రత్యేక మత సామాజిక వర్గం డ్రూజ్. ప్రస్తుతం సిరి యాలో అస్థిరతతో రెండు వర్గాలుగా విడిపోయాయి. ఓ వర్గం కొత్త ప్రభుత్వం పాలనలో ఏకీకరణకు అనుకూలంగా ఉన్నా.. ఇంకో వర్గం స్వయంపా లన కోరుకుంటోంది. స్వైదాలో సిరియా సైన్యం, స్థానిక మిలీషియా మధ్య ఘర్షణలు ఉధృతం కావడంతో అంతర్జా తీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. యూకే కేంద్రం గా పనిచేస్తున్న సిరియన్ అబ్జర్వేటరీ హ్యూమన్ రైట్స్ ప్రకా రం.. ఇప్పటివరకు 250 మంది వరకు మృతి చెందగా, వారి లో 21మందిని కాల్చి చంపినట్టు ఆరోపణలు వచ్చాయి.

**టెస్లా కారు . ఈ పేరు వింటే, వాహనప్రియులకు ఒక రకమైన క్రేజ్ ఉంటుంది. ప్రపంచంలో చాలా దేశాల్లో ఒక విజయవం తమైన ఎలక్ట్రిక్ కారుగా దీనికి గుర్తింపు ఉంది. దీనికి ఉన్న ఫీచర్లు అలాంటివి. అంతేకాదు, ‘సెల్ఫ్ డ్రైవ్’ ఈ బ్రాండ్ కారు మరో స్పెషల్ అట్రాక్షన్. ఈ కారు సెల్ఫ్ డ్రైవ్ చేసుకుంటూ యజమాని ఇంటికి స్వయంగా డెలివరీ అయిన వీడియో ఇంటర్నెట్ను షేక్ చేసింది ఇందుకు సంబంధించిన వివరాలు చెప్పగలరా? సార్**

**– కరువుపూరాల విద్యాసాగర్, బెండపాడు, పల్నాడు జిల్లా**

అవునేఉ విద్యా సాగర్ మీరన్నట్టు టెస్లా కంపెనీ భారత్లో తన సామ్రాజ్య విస్తరణకు చూస్తోంది. ప్రపంచవ్యాప్తంగా సక్సెస్ఫుల్ ఎలక్ట్రికల్ వెహికల్ (ఈవీ) పేరుగాంచిన టెస్లా కారును మన దేశం లోనూ పరుగులు పెట్టించాలని కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే టెస్లా అధినేత ఎలాన్ మస్క్తో సంప్రదింపులు జరిపి.. చివరికి ఇక్కడ షోరూమ్ ఏర్పాటు చేసేలా ఒప్పించడంలో మోదీ ప్రభుత్వం సఫలమైంది. ప్రపంచవ్యాప్తంగా 40కి పైగా దేశాల్లో ప్రస్తుతం టెస్లా కార్ల విక్రయాలు సాగుతున్నాయి. టెస్లా అనేది ఎలాన్ మస్క్కు చెందిన కంపెనీ కావడం మరో ముఖ్యమైన విషయం. టెస్లా కార్లతోనే కాదు, ఈసారి అమెరికా లో డొనాల్డ్ ట్రంప్ అధికారంలో రావడంలోనూ ఎలాన్ మస్క్ కీలక పాత్ర పోషించాడు. ఒక వ్యాపారవేత్తగానే కాకుండా, రాజకీయంగానూ అంతర్జాతీయంగా వెలుగు వెలిగాడు. ఇదంతా అలా ఉంచితే, ఇప్పుడు టెస్లా కారు భారతీయ మార్కెట్లోకి ప్రవేశించడం హాట్ టాపిక్గా మారింది. టెస్లా కారు ఫీచర్లే దాన్ని సక్సెస్ అయ్యేలా చేశాయి. ఇప్పుడు అలాంటి టెస్లా కారు.. భారత రోడ్లపై రయ్ మంటూ దూసుకెళ్లేందుకు సిద్ధమయ్యాయి. ప్రపంచ అపర కుబేరుడు.. టెస్లా,ఎక్స్, స్పేస్ఎక్స్ వంటి సంస్థల కు అధినేత అయిన ఎలాన్ మస్క్కు చెందిన టెస్లా కంపెనీ.. భారత్లో తన మొట్టమొదటి కార్ల షోరూమ్ను ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్లో జూలై 15న ప్రారంభించింది.

ఇక ప్రపంచవ్యాప్తంగా టెస్లాకు క్రేజ్ తీసుకురావడానికి.. ఆ కంపెనీ తయారు చేసిన డ్రైవర్ లెస్ కారు కారణం. డ్రైవర్ లేకుండానే ప్రయాణించే ఈ టెస్లా కారు.. ఇటీవల షోరూమ్ నుంచి ఓనర్ ఇంటివరకు వెళ్లిన వీడియో వైరల్ కావడంతో దానిపై మరింత మంది మనసు పారేసుకున్నారు. అయితే భారత్లో మాత్రం ఈ కారు ఇప్పుడే అందుబాటులోకి రాలేదు.



**నూకారపు సూర్య ప్రకాశరావు**

చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక

# లెజెండ్

# తెలుగు చిత్రసీమ బామ్మ నిర్మలమ్మ



వృద్ధ పాత్రలలో జీవం పోసిన నిర్మలమ్మ తెలియని తెలుగు సినీ ప్రేక్షకులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో.. సినిమాల్లో ఆమెను చూడగానే మమతానురాగాలకు ప్రతిరూపమైన తల్లిగా, అమ్మమ్మగా, బామ్మగా, ఇంటికి పెద్ద దిక్కుగా, అందరికీ ఆత్మీయురాలిగా అనిపిస్తుంది. నిర్మలమైన, కరుణతో నిండిన స్త్రీమూర్తి ఆమెలో కనిపిస్తుంది. అలాంటి అరుదైన విశిష్టతను చేకూర్చుకున్న నటీమణి నిర్మలమ్మ. 1920, జూలై 18న గంగయ్య, కోటమ్మ దంపతులకు ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా జిల్లాలోని మచిలీపట్నంలో జన్మించారు. నిర్మల నటించిన తొలి నాటకం ప్రేమలీల’, పద హారేళ్ల వయసులో నిర్మల అభిరుచికి తగ్గట్టుగా సక్కుబాయి’ నాటకంలో నటించే అవకాశం వచ్చింది. తర్వాత పలు నాటకాల్లో తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి పలువురి ప్రశంసలు పొంద గలిగింది. రంగస్థలం మీద కేవలం నటించడమే కాకుండా శాస్త్రీయ సంగీతాన్ని సైతం రాగయుక్తంగా ఆలపించేవారు. ‘ఆకలి’ నాటకంలో బిచ్చగత్తె పాత్రను సహజశైలిలో ధరించినందుకు తన కళ్లు చెమ్మగిల్లాయని ప్రముఖ హిందీ నటుడు పృథ్వీ, రాజ్ కపూర్ సభాముఖంగా ఆశీర్వదించడం మరిచి పోలేని మధురాను భూతిగా నిర్మల జ్ఞప్తికి తెచ్చుకునే వారు. అలాగే విశ్వనాథ సత్యనారాయణ ‘వేయిపడగ’ నాటకంలో గిరిజ పాత్ర అపూర్వంగా ధరించావని అభినందించారాయన. రంగస్థలం నుంచి ఆకాశవాణి విజయవాడ కేంద్రంలోను, అనేక నాటకసంస్థల్లోను, సొంతంగా ఏర్పాటు చేసిన ఉదయిని అండ్ రాఘవ కేంద్రంద్వారా నిర్మల పలు నాటకాలను ప్రదర్శించారు.

వాటిలో ‘ఆకలి’, ‘ఆత్మవంచన’, ‘కరువు రోజులు ‘చింతామణి’, ‘కన్యాశు ల్కం’, ‘ఏకవీర’, ‘వేయిపడగలు’ ఎన్నో ఉన్నాయి. రంగస్థలం మీద ఆకాశవాణి లోను ఆమెతో నటించిన వారిలో రామచంద్ర కాశ్యప్, కె.వి.ఎస్.కర్మ, రామన్న పంతులు, కె.విశ్వనాథ్, కె.వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులందరు ఉన్నారు. ఇక 1948లో జరిగింది. ప్రతిభ సంస్థ ఘంటసాల బల రామయ్య స్వీయ దర్శకత్వంలో ‘నిర్మించిన ‘గరుడ గర్వభంగం’ చిత్రంతో ఆమె తొలి సారి కెమెరా ముందు నిల్చున్నారు. అప్పుడు ఆ చిత్రానికి లభించిన పారితోషికం 500రూపాయలు. ఆమె తొలి చిత్రం నుంచి వెనుతిరిగింది లేనే లేదు. సినీనటి నిర్మలమ్మ తెలుగు చిత్రసీమలో బామ్మ పాత్రలకు ప్రాణం పోసిన సహజనటి. నిర్మలమ్మ వందలాది తెలుగు చిత్రాలలో నటించారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అనేక పాత్రలలో నటించిన ఆమె సహజ నటిగా గుర్తింపు పొందారు.

చిన్ననాటి నుంచి నాటకాలంటే ఆమెకు ప్రాణం. ఆదే ఆమె సినీరంగ ప్రవేశానికి ద్వారాలు తెరిచింది. 1943లో తన పదహారేళ్ల వయసులో గరుడ గర్వభంగం సినిమాలో చెలికత్తె పాత్రలో తొలిసారి నటించారు. ఆ తరువాత సుమారు వెయ్యి సినిమాల్లో నటించారు.

మూడు తరాలకు చెందిన నటులతో ఆమె నటించిన రికార్డు ఉంది. తన కన్నా పెద్దవారైన నాటి నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, యస్వీ రంగారావు ల నుంచి నేటి చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ వరకు ఎందరో హీరోలకు బామ్మగా, అమ్మగా నటించారు.

నిర్మలమ్మకు పందొమ్మిదేళ్ళ వయసులో జీవీ కృష్ణారావుతో వివాహం జరిగింది. ఈయన ప్రొడక్షన్ మేనేజర్ గా పని చేసేవాడు. ఆమె దత్త పుత్రిక పేరు కవిత. అల్లుడు డి.యస్. ప్రసాద్.

కాకినాడలో కరువు రోజులు అనే నాటకం చూసిన అలనాటి బాలీవుడ్ నటుడు పృధ్వీరాజ్ కపూర్ నిర్మలమ్మను గొప్ప నటివవుతావని చెప్పాడు. ఈ సంఘటనను నిర్మలమ్మ చాలా సందర్భాల్లో గుర్తు చేసుకునేది.

నిర్మలమ్మ ఆడపెత్తనంలో హీరోయిన్ గా చేయాల్సింది. కానీ అది కుదర్లేదు. తర్వాత ఆమె గరుడ గర్వభంగంలో హీరోయిన్ గా చేసింది కానీ అంతగా ప్రాచుర్యం పొందలేదు. కానీ ఆమెకు నటిగా పేరు తెచ్చింది మాత్రం మనుషులు మారాలి అనే చిత్రం. ఆ సినిమా శతదినోత్సవాలకు వెళ్ళిన హిందీ నటుడు ప్రాణ్. నువ్వు శోభన్ బాబుకే అమ్మ కాదు. భారత్ కీ మా! అని అన్నాడు. అప్పట్లో ఆయనతో నాలుగు ముక్కలు హిందీలో మాట్లాడలేక పోయానని ఆమె విచారిస్తుండేది. ఏక వీర నాటకంలో గిరిక పాత్రను వేసిన నిర్మలమ్మను చూసిన కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ... “పిచ్చిమొద్దూ! నీలో ఇంత నటన ఉందని అనుకోలేదు” అంటే అమాయకంగా నవ్విందట నిర్మలమ్మ.

శంకరాభరణం, యమగోల, పదహారేళ్ల వయసు, మావిచిగురు, గ్యాంగ్ లీడర్, శుభసంకల్పం, ఆపద్బాం ధవుడు, స్వాతిముత్యం తదితర చిత్రాల్లో వయసు మీద పడినా ఓపికతో నటించిన ఆమె అనంతరం ఆరోగ్య కారణాలతో నటన విరమించు కున్నారు. స్నేహం కోసం చిత్రం తరువాత ఆమె దాదాపు నటించటం మానేశారు. ఎస్వీ కృష్ణారెడ్డి బలవంతం మీద ఆమెను చివరి చిత్రం ప్రేమకు ఆహ్వానంలో నటించడానికి ఒప్పించాడు. మయూరి, సీతారామరాజు సినిమాలకు నంది అవార్డులను అందుకున్నారు. “షూటింగ్ విరామ సమయంలో మమ్మల్ని తల్లిలా ఆదరించేది. అందకూ మేమందరం ఆమెను ఆప్యాయంగా నిర్మలమ్మ (నిర్మలంఅమ్మ) అని పిలుచుకునే వాళ్ళం”. అని అక్కినేని నాగేశ్వరరావు తరుచుగా చెప్పేవారు.

ఆరోగ్యం విషమించి హైదరాబాదులో 19 ఫిబ్రవరి, 2009 రోజున మృతిచెందారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

## పాఠకుల లేఖలు




### ముఖచిత్ర కథనం

ఇటీవల కొంత కాలంగా తెలుగు రాష్ట్రాలతో పాట ు దేశ వ్యాప్తంగా పారిశ్ర జరుగుతున్న అగ్ని ప్రమాదాలు ఆందోళన కలిగించేవే. ఈ ప్రమాదాలపై ఈ ఆదివారం అనుబంధంలో విపులమైన వ్యాసం ప్రచురించిన సంపాదకవర్గానికి, ప్రచురణ కర్తలకు, యాజమాన్యానికి, ప్రధానంగా రచయితకు ధర్న్యావాదాలు వివరణలతో కూడిన వ్యాసం ప్రచురించి తెలియని ఎన్నో విషయాలు తెలిపారు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**
**– లింగమనేని రాజేష్, అనపర్తి**
**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

### సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**
**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

### బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**
**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**

## నవకవిత్వం

### ఆట పాటలం



మేం బాల బాలికలం
లేలేత చిరు చిగురులం
మొగ్గతొడిగిన రేపటిపూవులం
సుగంధాల విరి తోటలం!

తోటమాలికి మొక్కలం
అందరికీ మేం మొక్కులం
రేపటి ఆశల మోసులం
నవ్వులు చిందే మోములం!

పొద్దు పొడుపు మేల్కొల్పులం
శుభోదయ సుస్వరాలం

నవోదయానికి వరాలం
పొద్దు మాపులకు వెలుగులం!

కనురెప్పల మాటున
కంటి పాపలం

అమ్మా నాన్నల దాపున
ఆనందాల ఆట పాటలం!

**పట్లోళ్ళ బక్కారెడ్డి**
**9705315250**

### బుడి బుడి అడుగుల బుడతడు



బుడి బుడి అడుగుల బుడతడు
బడి నుండి వచ్చాడు
అమ్మ ఒడి అడిగాడు

నాన్న చెలిమి కోరాడు
బదులుగా చేతికి
సెల్ ఫోన్ పొందాడు

వల వైపు చేప లా,
వడివడిగా దూసుకుపోయాడు
అమ్మానాన్నలకు దూరంగా..
అంతర్జాలమే సర్వం గా..
అసలు లోకమే భారంగా..
ఇక ఏడ్చి లాభమేది?
కలిసి గడిపినా పోయేది
కాసేపు కథలు చెప్పినా సరిపోయేది
కడకు కాగితపు పడవ ఇచ్చినా
గొడవ లేక పోయేది
ఆ పరిమళం పరిచయమయ్యేది
ప్రపంచం విస్తృతమయ్యేది
జీవన సౌందర్యం ఆవిష్కృతమయ్యేది.

**డా.డి.వి.జి. శంకరరావు**
**,మాజీ ఎంపీ. 9440836931.**

***ఫజల్ అలీ కమిషన్ నివేదిక ప్రాతిపదికగా, తెలంగాణ, విశాలాంధ్ర వాద నేతల చర్చోప చర్చలు అనుమానాలు సందేహాలు నివృత్తి అనంతరం జూలై 19న పెద్దమనుషుల ఒప్పందం కుదిరింది. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటుకు అనుకూలంగా మారింది. ఈ నేపద్యంలోకి వెళితే...***

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం బ్రిటిషు పరిపాలనా కాలంలో, మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగా ఉండేది. తెలుగు మాట్లాడే ప్రాంతాలన్నిటినీ ప్రెసిడెన్సీ నుండి విడదీసి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యాలని కోరుతూ తెలుగు వారు ఉద్యమించారు. పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్షతో ఉచ్ఛస్థాయికి చేరిన ఈ ఉద్యమం ఆయన మరణం తర్వాతనే సఫలీకృతమైంది. 1953 అక్టోబరు 1 న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రెసిడెన్సీ లోని తెలుగు భాష మాట్లాడే ప్రజలున్న భూభాగాన్ని వేరుచేసి దీన్ని ఏర్పరచారు.

1953 డిసెంబరులో సయ్యద్ ఫజల్ ఆలీ నేతృత్వంలో రాష్ట్రాల పునర్విభజన కమిషను ఏర్పాటయింది. 1955 సెప్టెంబర్ 30 న తన నివేదిక సమర్పిం చింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కమిషను సమర్ధించింది.

మరాఠీ మాట్లాడే ప్రాంతాలను మహారాష్ట్ర లోను, కన్నడం మాట్లాడే ప్రాంతాలను కర్ణాటక లోను కలిపి తెలుగు మాట్లాడే ప్రాంతాలను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చెయ్యాలని సూచించింది. అయితే ఐదు సంవత్సరాల తరువాత రాష్ట్ర శాసనసభలో మూడింట రెండు వంతులు సభ్యులు ఒప్పుకుంటే, ఆంధ్రతో విలీనం చెయ్యవచ్చని కూడా సూచించింది. కమిషను సూచనలను ఆహ్వానించి, ప్రత్యేక రాష్ట్ర వాదనను సమర్ధించిన వారిలో కె.వి.రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి ప్రముఖులు. హైదరాబాదు శాసనసభలో అధిక శాతం సభ్యులు ఆంధ్ర ప్రదేశు ను సమర్ధించారు. శాసనసభలో ఈ విషయంపై చర్చ జరిగినపుడు, 103 మంది సభ్యులు ఆంధ్ర ప్రదేశ్కు మద్దతు తెలుపగా, 29 మంది మాత్రమే వ్యతిరేకించారు. 15 మంది తటస్థంగా ఉండి పోయారు. ఆంధ్ర ప్రదేశ్ను సమర్ధించిన ప్రముఖ నాయకులలో అప్పటి ముఖ్యమంత్రి బూరుగుల రామకృష్ణా రావు, మాడపాటి హనుమంత రావు, స్వామి రామానంద తీర్థ మొదలైనవారు ఉన్నారు. దీని నివేదికపై తెలంగాణ, విశాలాంధ్ర వాదులు తమతమ వాదనలను తీవ్రతరం చేసారు. కమ్యూనిస్టులు తీవ్రంగా ప్రతిస్పందిస్తూ, హైదరాబాదు శాసనసభకు రాజీనామా చేసి, ఈ విషయంపై ఎన్నికలకు వెళ్తామని ప్రకటించారు. కాంగ్రెసు అధిష్ఠానం కూడా ఆంధ్ర ప్రదేశ్నే సమర్ధించి, ఆంధ్ర, తెలంగాణ నాయకులను తమ విభేదాలను పరిష్కరించు కొమ్మని ఒత్తిడి చేసింది. అయితే తెలంగాణ నాయకులకు తమ ప్రాంత అభివృద్ధిపై కొన్ని సందేహాలు ఉండేవి. అధిక రెవిన్యూ ఆదాయం గల తమ ప్రాంతం, అదే నిష్పత్తిలో అభివృద్ధికి నోచుకోదేమోనన్న భయం వారికి కలిగింది. ఇటువంటి ఇతర సందేహాల నివృత్తికై అన్ని ప్రాంతాల కాంగ్రెసు నాయకులు కలిసి 1956 ఫిబ్రవరి 20 న ఢిల్లీలో సమావేశ మయ్యారు.

తెలంగాణ తరపున బూరుగుల రామకృష్ణా రావు, కె.వి.రంగారెడ్డి (మర్రి చెన్నారెడ్డికి మామ. ఆయన పేరిటే 1978 లో చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రంగారెడ్డి జిల్లా ఏర్పాటయింది.), మర్రి చెన్నారెడ్డి, జె.వి.నర్సింగ్ రావు పాల్గొనగా, ఆంధ్ర తరపున బెజవాడ గోపాలరెడ్డి, నీలం సంజీవరెడ్డి, గౌతు లచ్చన్న, అల్లూరి సత్యనారాయణ రాజు సమావేశాల్లో పాల్గొన్నారు. ఆ విధంగా అనేక చర్చలు, సంప్రదింపుల అనంతరం 1956 జూలై 19 న వారి మధ్య పెద్దమనుషుల ఒప్పందం కుదిరిందిబీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమమైంది. 1956 నవంబర్ 1న అప్పటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భవించింది. నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.




పెద్ద మనుషుల ఒప్పందంలోని ముఖ్యాంశాలు ఇవి: కనీసం ఐదేళ్ళపాటు, ప్రాంతాల వారీ రెవిన్యూ వసూళ్ళకు అనుగుణంగా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై ఖర్చు పెట్టాలి. తెలంగాణ ప్రాంతం నుండి వచ్చే మిగులు ఆదాయాన్ని ఆ ప్రాంతపు అభివృద్ధికే కేటాయించాలి.

తెలంగాణలో విద్యాసంస్థలను అభివృద్ధి చెయ్యాలి. స్థానిక విద్యార్థులకు ప్రత్యేక రిజర్వేషనులు ఇవ్వాలి. సివిలు సర్వీసులకు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు నియామకాలు జనాభా నిష్పత్తి ప్రకారం జరగాలి. ఐదేళ్ళ పాటు పాలనా వ్యవస్థలోను, న్యాయ విభాగం లోను ఉర్దూ వినియోగం కొనసాగాలి. రాష్ట్ర మంత్రివర్గంలో నిష్పత్తి ప్రకారం సభ్యులు ఉండాలి. ముఖ్యమంత్రి కోస్తా, రాయలసీమ నుండి ఉంటే ఉప ముఖ్యమంత్రి తెలంగాణ నుండి, ముఖ్యమంత్రి తెలంగాణ వ్యక్తి అయితే ఉప ముఖ్యమంత్రి ఇతర ప్రాంతాల నుండి ఉండాలి. ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యత తెలంగాణ అభివృద్ధి మండలికి ఉండాలి. మండలి సభ్యులు తెలంగాణ ప్రాంతం నుండి ఎన్నికైన శాసన సభ్యులు ఉండాలి. తెలంగాణలో మధ్యపాన నిషేధాన్ని తెలంగాణ శాసనసభ్యులు కోరిన విధంగా అమలు చెయ్యాలి.

తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగాల్లో చేరేందుకు ఆ ప్రాంతంలో కనీసం 12 ఏళ్ళపాటు నివసించి ఉండాలని నిబంధన రూపొందించాలి. కాబినెట్ మంత్రులలో 40 శాతం తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే ఉండాలి. ఆ ఒప్పందం తరువాత తెలంగాణ నాయకులలో ఉన్న సందేహాలు తొలగి, ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

ఆ ఒప్పందాన్ననుసరించి 1956 నవంబర్ 1 న ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు.

అయితే ఒప్పందం అమలులో ఆంధ్ర నాయకులు చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. విలీనానికి మరొక మార్గం కనిపించక పోవటంతో ఒప్పందం చేసుకున్నారే తప్ప, ఆ ఒప్పందం అమలుకు ఆసక్తి చూపలేదు. అసలు రాష్ట్ర ఆవిర్భావానికి ముందే ఒప్పందాల ఉల్లంఘన మొదలైంది.

పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం తెలంగాణకు విస్తృతమైన అధికారాలుగల ప్రాంతీయ మండలి ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఆ కమిటీ కేవలం సలహాలు మాత్రమే ఇవ్వగలదు. తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు తగ్గట్లు విధానాలు తయారుచేసే అధికారాలు దీనికి లేవు. తెలంగాణకు సంబంధించిన హక్కుల ఉల్లంఘన మొదటిదిగా ఇలా మొదలైంది. ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రి ఆంధ్రకు చెందిన వ్యక్తి అయినప్పుడు తెలంగాణ వారికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి. అయితే, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి అయిన నీలం సంజీవరెడ్డి తెలంగాణ వారికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వటానికి నిరాకరించారు.

పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం 1962 వరకు తెలంగాణ ప్రాంతానికి విడిగా కాంగ్రెస్ కమిటీ ఉండాలి. కానీ 1957లోనే తెలంగాణకు ఉన్న కాంగ్రెస్ కమిటీనికి రద్దుచేసి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో విలీనం చేశారు. దాంతో తెలంగాణ నుంచి నాయకత్వం ఎదిగే అవకాశం లేకుండా పోయింది.

సాగునీటి విషయంలో తెలంగాణ వెనుకబడి ఉన్నా రెండో పంచవర్ష ప్రణాళిక (1961-66) కాలంలో ఆంధ్ర ప్రాంతంలో సాగునీటి సౌకర్యాలకు రూ.93.67 కోట్లు ఖర్చు చేయగా తెలంగాణలో కేవలం రూ.56.76 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. హైదరాబాద్ రాష్ట్రంలో ప్రతిపాదించిన ప్రాజెక్టుల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దేవునూరు, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను పూర్తిగా రద్దుచేసింది. పోచంపాడు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులలో తెలంగాణకు తీరని అన్యాయం చేసింది. ఆంధ్రలో అవసరానికి మించి ఉద్యోగులు ఉన్నారని ముల్కీ నియమాలకు విరుద్ధంగా వారిని తెలంగాణకు కేటాయించారు. స్థానికంగా అర్హులైన అభ్యర్థులు లేరన్న నెపంతో చాలామందిని స్థానికేతరులను నియమించారు. ఒకానొక సందర్భంలో 2500 మంది ఆంధ్ర ప్రాంతం వారిని తెలంగాణలో ఉపాధ్యాయులుగా నియమించారు.

పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం రాష్ట్ర, కేంద్ర, సాధారణ పరిపాలనా వ్యయానికి అయ్యే ఖర్చును ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలు నిష్పత్తి ప్రకారం భరించాలి. ఈ ఖర్చు పోగా తెలంగాణ ఆదాయంలో మిగులును ఈ ప్రాంత అభివృద్ధి కోసమే ఖర్చు చేయాలి. అయితే ఆంధ్ర పాలకులు తెలంగాణ మిగులు నిధులను తెలంగాణ కోసం ఖర్చు చేయకుండా దుర్వినియోగం చేశారు. పై విధంగా తెలంగాణ రక్షణల ఉల్లంఘన కారణంగా తెలంగాణ మనుగడ, అస్తిత్వం సంక్షోభంలో పడి 1969 తెలంగాణ ఉద్యమానికి దారితీసింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

సూర్య

బాలల కథ



# బుడత

## నక్క నాయకత్వం



మధువనం అనే అడవిలో నాయకుని ఎన్నిక ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగేది. అయితే అన్ని జంతువులు ఎప్పుడూ మృగరాజు గా సింహన్నే ఎన్నుకునేవి.

గుంటనక్కకు ఈ విషయం నచ్చేది కాదు. తనకు కూడా నాయకత్వానికి అర్హత ఉందని భావించేది.ఈ విషయం తన సహచరులతో చెప్పుకునేది.వారు సర్ది చెప్పేవారు.

ఈ ఏడాది ఎన్నికల సమయం వచ్చింది. అన్ని జంతువులు నాయకుడి ఎన్నిక కోసం గుమిగూడాయి. సభలో గుంటనక్క ముందుకు వచ్చి తాను పోటీ చేస్తున్నట్టు ప్రకటించింది. కొందరు దాన్ని వారించే ప్రయత్నం చేశారు. అయినా నక్క వినలేదు.తనకు శారీరక బలం లేదనే కారణంతో తన ప్రతిభని అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించింది. దానికి సమాధానం చెప్పబోతున్న ఇతర జంతువులను వారించింది సింహం.ఈసారికి నక్క రాజుగా వుండటానికి తనకు సమ్మతమే అని ప్రకటించింది సింహం. దాంతో మిగతా జంతువులు మౌనంగా ఉండిపోయాయి.నక్క సంతోషంతో గంతులేసింది.

కొద్ది రోజులు గడిచింది. ఒకసారి వర్షం పడి దారి కోసుకుపోయింది. జంతువులు తిరగడానికి ఇబ్బందిగా ఉంది.ఇతర జంతువులు నక్కకు ఈ సంగతి చెప్పాయి.నాయకుడిగా ఎన్నికైన తర్వాత తప్పదు కదా. నక్క ఒకరోజును నిర్ణయించి శ్రమదానం చేసి దారిని బాగుచేద్దాం అని అడవి జంతువులకు పిలుపు ఇచ్చింది.

ఆ రోజు రానే వచ్చింది. నక్క పాడుబడ్డ దారి వద్దకు చేరి శ్రమదానం చేసే వారి కోసం ఎదురు చూసింది.ఎవరూ రాలేదు. సాయంత్రం దాకా ఎదురుచూసి వెనుదిరిగింది. దారిలో ఏనుగు ఎదురయింది. కార్యక్రమం గురించి అడిగింది ఏనుగు.ఎవరూ రాకపోవడం వల్ల పని జరగలేదు అని చెప్పింది నక్క. సరే పద అంటూ మాజీ మృగరాజు వద్దకు తీసుకువెళ్ళింది ఏనుగు. జరిగింది విన్న సింహం "మీరు వెళ్ళండి నేను చూసుకుంటా" అని చెప్పింది.

వెంటనే సింహం అడవి జంతువులకు తనదైన శైలిలో పిలుపు ఇచ్చింది.

మరుసటి రోజు అన్ని జంతువులూ వచ్చి రహదారిని బాగు చేశాయి.

అప్పుడు ఏనుగు నక్కతో అంది " చూసావా! నాయకత్వం అంటే కేవలం పదవి కాదు. అది ఒక బాధ్యత. అంతే కాదు ఏ పనైనా చేసే చాకచక్యం, సమర్థత, అందరినీ కూడగట్టగల నేర్పు, శక్తి వంటి లక్షణాలు ఉండాలి.అవి వున్నాయి కాబట్టే ఇన్నాళ్ళూ సింహం మృగరాజు కాగలిగింది".

నక్కకు అసలు విషయం పూర్తిగా బోధపడింది.వెంటనే పదవి నుంచి తప్పుకుంది.

**– పల్లా వెంకట రామారావు.**
**9949043019**



1. Color the Picture!
2. Cut out puzzle!
3. Mix up pieces, and solve!









| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | 2 | | 5 | | | | 6 |
| | | | | | 4 | | 7 | |
| 1 | | 8 | | 9 | | | | |
| | | | 7 | | 6 | | 8 | |
| 7 | | 6 | | | | 2 | | 4 |
| | 8 | | 5 | | 2 | | | |
| | | | | 1 | | 3 | | 8 |
| | 9 | | 4 | | | | | |
| 8 | | | | 2 | | 4 | | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | 5 | | 7 | | | |
| | | 2 | 4 | | 6 | 3 | | |
| | 9 | | | 1 | | | 2 | |
| 2 | 7 | | | | | | 6 | 8 |
| | | 3 | | | | 1 | | |
| 1 | 4 | | | | | | 9 | 3 |
| | 6 | | | 4 | | | 5 | |
| | | 9 | 2 | | 5 | 6 | | |
| | | | 9 | | 3 | | | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 3 | | | 7 | | | | |
| 6 | | | 1 | 9 | 5 | | | |
| | 9 | 8 | | | | | 6 | |
| 8 | | | | 6 | | | | 3 |
| 4 | | | 8 | | 3 | | | 1 |
| 7 | | | | 2 | | | | 6 |
| | 6 | | | | | 2 | 8 | |
| | | | 4 | 1 | 9 | | | 5 |
| | | | | 8 | | | 7 | 9 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 6 | | 1 | | 4 | | 5 | |
| | | 8 | 3 | | 5 | 6 | | |
| 2 | | | | | | | | 1 |
| 8 | | | 4 | | 7 | | | 6 |
| | | 6 | | | | 3 | | |
| 7 | | | 9 | | 1 | | | 4 |
| 5 | | | | | | | | 2 |
| | | 7 | 2 | | 6 | 9 | | |
| | 4 | | 5 | | 8 | | 7 | |



రాముడొకడు పుట్టి రవికుల మీడేర్చె
కురుపతి జనియించి కులము జెరచె
ఇలను బుణ్యపాప మీలాగు కాదొకొ
విశ్వదాభిరామ వినురవేమ!

తాత్పర్యం: శ్రీరాముడు రఘువంశానికి ఖ్యాతి తెచ్చాడు. కాని దుర్యోధనుడి వల్ల కురువంశం నాశనమైపోయింది. ఇలలో పాప పుణ్యాలు ఈ విధంగా ఉంటాయని వీరు నిరూపించారు.

# నేటి యువతలో శారీరక శ్రమ పట్ల అయిష్టత

ఎస్సై, కానిస్టేబుల్ వంటి రక్షణ రంగంలోని ఉద్యోగాలకు శారీరక దారుఢ్యం అత్యవసరం. అలాంటి పోస్టులకు నోటిఫికేషన్ వచ్చినప్పుడు, పార్కులో శిక్షణ పొందుతున్న ఒక యువకుడు కేవలం ఒక రౌండ్ పరిగెత్తగానే "ఇంకా చాలు" అని అనడం, దానికి శిక్షకుడు మరో మూడు నెలలు శిక్షణ ఉందని, రెండు రౌండ్లు పూర్తి చేయమని చెప్పినా "నేను ఇంక వెయ్యలేను" అని సమాధానం ఇవ్వడం నేటి యువత ఎదుర్కొంటున్న ఒక ముఖ్యమైన సమస్యను స్పష్టం చేస్తుంది. నేటి విద్యార్థులు కొద్దిసేపు కూడా శ్రమించడానికి సిద్ధంగా లేకపోవడం అనేది తీవ్రమైన ఆందోళన కలిగించే అంశం.

ఈ పరిస్థితి వెనుక అనేక మానసిక కారకాలు :

**తక్షణ సంతృప్తి కోరిక**

నేటి సమాజంలో, ముఖ్యంగా డిజిటల్ యుగంలో, యువతకు తక్షణ సంతృప్తి అలవాటైపోయింది. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా వంటివి తక్షణమే వినోదాన్ని, సమాచారాన్ని అందిస్తాయి. దీని వల్ల కష్టపడకుండానే ఫలితాలను ఆశించే ధోరణి పెరుగుతుంది. శారీరక శ్రమకు తక్షణ ఫలితాలు ఉండవుబీ అవి దీర్ఘకాలిక కృషి ఫలితంగా వస్తాయి. దీనిని అర్థం చేసుకోలేక, వెంటనే అలసిపోయినట్లు భావిస్తారు.

**తక్కువ ఓర్పు :**

చిన్నప్పటి నుండి అధికంగా శారీరక శ్రమకు గురికాకపోవడం వల్ల యువతలో ఓర్పు తగ్గుతుంది. కష్టాలను ఎదుర్కొనే సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల, కొంచెం శారీరక ఒత్తిడి ఎదురవగానే నిరాశకు గురై వదిలిపెట్టేస్తారు.

**తప్పుడు అవగాహన**

చాలా మంది విద్యార్థులు విజయం అనేది కేవలం మేధస్సుతోనే వస్తుంది అనుకుంటారు, శారీరక శ్రమకు ప్రాముఖ్యత ఇవ్వరు. కఠోర శ్రమ అనేది ఒక శిక్షగా భావిస్తారు తప్ప, లక్ష్య సాధనకు అవసరమైన మార్గంగా గుర్తించరు.

లి అతి రక్షణ (Over-Parenting/Helicopter Parenting): చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు కష్టాలు తెలియకుండా పెంచడానికి ప్రయత్నిస్తారు. దీనివల్ల పిల్లలు తమంతట తాముగా సమస్యలను ఎదుర్కొని పరిష్కరించుకునే సామర్థ్యాన్ని కోల్పోతారు. శారీరక శ్రమకు



సంబంధించిన సవాళ్లను కూడా ఇతరులు చూసుకోవాలని ఆశిస్తారు.

**శారీరక నిష్క్రియాత్మక జీవనశైలి**

: కంప్యూటర్లు, వీడియో గేమ్స్, టీవీ, మొబైల్ ఫోన్లతో ఎక్కువ సమయం గడపడం వల్ల శారీరక కార్యకలాపాలు గణనీయంగా తగ్గాయి. దీనివల్ల కండరాల బలం, శారీరక దారుఢ్యం తగ్గిపోతుంది. కొద్దిపాటి శ్రమ కూడా ఎక్కువ అలసటను కలిగిస్తుంది.

**ప్రేరణ లేకపోవడం ( :**

తాము ఎందుకు కష్టపడాలి అనే స్పష్టమైన అవగాహన లేకపోవడం వల్ల ప్రేరణ లోపిస్తుంది. లక్ష్య సాధన పట్ల బలమైన సంకల్పం లేకపోతే, చిన్న చిన్న అడ్డంకులకే నిరుత్సాహపడతారు. యువకుడు ఎస్సై/కానిస్టేబుల్ పోస్ట్ ఎందుకు సాధించాలనుకుంటున్నాడో బలమైన అంతర్గత ప్రేరణ లేకపోవడం దీనికి కారణం కావచ్చు.

**మానసిక అలసట**

: విద్యాపరమైన ఒత్తిడి, సామాజిక మాధ్యమాల ప్రభావం, నిద్రలేమి వంటివి మానసిక అలసటకు దారితీస్తాయి. ఇది శారీరక శ్రమ పట్ల అయిష్టతను పెంచుతుంది.

పరిష్కార మార్గాలు:

**ఈ సమస్యను అధిగమించడానికి....**

చిన్నప్పటి నుండే శారీరక కార్యకలాపాలను ప్రోత్సహించడం: పాఠశాలల్లో ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలి. తల్లిదండ్రులు పిల్లలను ఆటలు ఆడటానికి, బయట కార్యకలాపాల్లో పాల్గొనడానికి ప్రోత్సహించాలి.

**లక్ష్యాలను స్పష్టం చేయడం:** యువతకు తాము ఎందుకు కష్టపడాలి, దాని వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి అనే దానిపై స్పష్టమైన అవగాహన కల్పించాలి.

**క్రమశిక్షణను అలవర్చడం:** కఠినమైన శిక్షణ షెడ్యూల్ను చిన్న చిన్న భాగాలుగా విభజించి, క్రమంగా కష్టాన్ని పెంచడం ద్వారా ఓర్పును పెంచవచ్చు.

**మానసిక సంసిద్ధత :** మానసిక స్థైర్యాన్ని పెంపొందించే శిక్షణ ఇవ్వాలి. ఒత్తిడిని తట్టుకోవడం, నిరాశను అధిగమించడం వంటి నైపుణ్యాలను నేర్పాలి.

**రోల్ మోడల్స్:** విజయం సాధించిన వ్యక్తుల స్ఫూర్తిదాయక కథలను తెలియజేయడం ద్వారా యువతలో ప్రేరణ నింపవచ్చు.

లి ఆరోగ్యకరమైన జీవనశైలి: తగినంత నిద్ర, పౌష్టికాహారం, స్క్రీన్ సమయాన్ని తగ్గించడం వంటివి శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయి.

**ప్రేరణాత్మక కౌన్సెలింగ్:** నిపుణులైన కౌన్సెలర్లు యువతలోని నిరాసక్తతకు గల కారణాలను గుర్తించి, వాటిని అధిగమించడానికి సహాయపడగలరు. నేటి విద్యార్థులలో శారీరక శ్రమ పట్ల అయిష్టత అనేది కేవలం సోమరితనం మాత్రమే కాదు, అది అనేక మానసిక, సామాజిక కారణాలతో కూడిన సంక్లిష్ట సమస్య. దీనిని గుర్తించి, సరైన విధానాలతో పరిష్కరించకపోతే, భవిష్యత్తులో దేశానికి అవసరమైన సమర్థవంతమైన పౌరులను తయారు చేయడంలో మనం వెనుకబడిపోతాం. విద్యార్థుల్లో శారీరక, మానసిక దారుఢ్యాన్ని పెంపొందిం చడం ద్వారానే ఆరోగ్యవంతమైన, అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించగలం.




**డా.హిప్నో పద్మా కమలాకర్**
**కౌన్సెలింగ్ సైకో థెరపిస్ట్, హిప్నో థెరపిస్ట్ ,**
**9390044031**


## పాఠశాల వయస్సులో బూస్టర్ డోసులు అందించటం వల్ల

# వ్యాధుల నుండి రక్షణను అందించవచ్చు

రాజమండ్రి,: టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్లు సకాలంలో అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. బాల్యంలో అందించే టీకాలు ముందస్తు రక్షణకు పునాది వేసినప్పటికీ, ఆ రోగనిరోధక శక్తి కాలక్రమేణా బలహీనపడు తుంది. అందుకే పిల్లలకు నాలుగు మరియు ఆరు సంవత్సరాల మధ్య ఆ రక్షణ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 6, 10 మరియు 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా 6 మరియు 14 వారాలలో పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, నాలుగు సంవత్సరాల వయస్సులో యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలు పాఠశాల పరిసరాలలో ఎక్కువ మంది పిల్లలను కలవటం ప్రారంభించినప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది.

రాజమండ్రిలోని శ్రీహిత చిల్డ్రన్ హాస్పిటల్లో కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, సెంట్రల్ జోన్ ఐఏపి –వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ వై.ఎస్. గురుప్రసాద్ మాట్లాడుతూ, "నా ప్రాక్టీస్లో, నాలుగు నుండి ఆరు సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు – పాఠశాల, బహిరంగంగా ఆటలు ఆడటం మరియు పెద్ద సమూహాలతో కూడిన నెట్వర్క్ ద్వారా కొత్త దశలోకి ప్రవేశిస్తున్నట్లు నేను చూస్తున్నాను. ఈ దశ మరింత శారీరక స్పర్శ మరియు మరింత దుర్బలత్వాన్ని తెస్తుంది. సకాలంలో బూస్టర్ తీసుకోకుంటే , ఈ పిల్లలు ప్రస్తుతానికి నియంత్రించబడినప్పటికీ పూర్తిగా నిర్మూలించబడని వ్యాధుల నుండి నివారించగల ప్రమాదాలను



ఎదుర్కొంటారు" అని అన్నారు.

పొరుగు దేశాలలో పోలియోవైరస్ వంటి వ్యాధులను నిరంతరం గుర్తించడం, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న ప్రాంతాలలో దాని నిశ్శబ్ద వ్యాప్తిని గమనించటం చేస్తారు. నిపుణులు కూడా ఈ దిశగా తగు జాగ్రత్త లు తీసుకుంటుంటారు. జనాభా స్థాయి లో రోగనిరోధక శక్తిని కొనసాగించకపోతే తిరిగి పుంజుకునే ప్రమాదం ఉందని ప్రపంచ మరియు జాతీయ నిఘా డేటా నిర్ధారించింది.

ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధునిక కాంబినేషన్ వ్యాక్సిన్ల వాడకాన్ని సిఫార్సు చేస్తుంది, ఇవి ఒకే మోతాదుతో బహుళ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణను అందిస్తాయి. ఇవి ముఖ్యంగా పాఠశాల సంవత్సరాల్లో ప్రయోజనకరంగా ఉంటాయి. "ఇది టీకాలను వేయించుకోవటం కంటే ఎక్కువ. ఇది శారీరకంగా , సామాజిక వృద్ధి దశలో పిల్లలను రక్షించడం గురించి. పాఠశాల ప్రవేశ సమయంలో బూస్టర్ అనేది శిశువులకు తొలుత అందించిన టీకాల వల్ల పొందిన ప్రారంభ లాభాలను కోల్పోకుండా నిర్ధారించే కీలకమైన తోడ్పాటు " అని డాక్టర్ గురుప్రసాద్ జత చేశారు.

ఎక్కువ మంది టీకాల ప్రాముఖ్యత గురించి తెలుసుకుంటున్నందున, అనేక పాఠశాలలు నవీకరించబడిన ఆరోగ్య, టీకా రికార్డులను అడగడం ద్వారా సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది ఒకసారి మాత్రమే జరిగే పని కాదు, ఆరోగ్యంగా ఉండటానికి మనం దానిని అనుసరించాల్సిన అవసరం ఉంది. పాఠశాల ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి మరియు అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఇది ఉత్తమ మార్గాలలో ఒకటి.




**డాక్టర్ వై.ఎస్. గురుప్రసాద్,**
**సెంట్రల్ జోన్ ఐఏపీ–వైస్ ప్రెసిడెంట్,**
**కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, శ్రీహిత**
**చిల్డ్రన్స్ హాస్పిటల్, రాజమండ్రి**

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# బహుభాషా నట శిరోమణి సరోజా దేవి



07 జనవరి 1938న శుభ గడియల్లో రుద్రమ్మ – బైరప్ప పుణ్య దంపతులకు బెంగుళూరులో చిన్నారి సరోజా దేవి జన్మించింది. పోలీసు అధికారి అయిన తండ్రి బైరప్పకు నాటకాలంటే మక్కువ ఉండేది. ఆయన నాటకాల్లో కూడా వివిధ పాత్రలు వేసే వారు. చిన్నతనంలోనే సరోజా దేవితో నటింపజేసి మురిసి పోయేవారు. దక్షిణ భారత చలన చిత్ర తెరపై నటిగా మెరిసిన "అభినవ సరస్వతి" సరోజా దేవి నటనను చూసి ప్రేక్షకులు మురిసిపోయే వారు. తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషా సినిమాల్లో నటించింది మన సరోజా దేవి. సరోజా దేవి అందాల రాసిగా, నటనలో మేటిగా, పలు భాషలో స్పష్టంగా మాట్లాడే నటిగా, అత్యుత్తమ చారిత్రాత్మక సినిమాల్లో గంభీర మనోహర నటిగా, ముఖకవళికలు – హావభావాలతో, అందాన్ని అభినయంతో మేళవించి వెండి తెరపై తనదైన చెరగని ముద్రను వేశారు.

**బహుభాషా నటీమణి:** పాఠశాల విద్యను పూర్తి చేసిన సరోజా దేవి ఉపాధ్యాయ వృత్తిని ఇష్టపడినప్పటికీ, తన 13వ ఏట ఆమె నటించిన నాటకాన్ని చూసిన నిర్మాత 'కన్నప్ప భాగవతార్' చొరవతో 1955లో 'మహాకవి కాళిదాస' కన్నడ చిత్రంతో సినిమాలో తెరంగేట్రం చేసింది. సినీ అవకాశాలు పెరగడంతో మద్రాసుకు మకాం మార్చి తెలుగు, తమిళ, హిందీ సినిమాల్లో సహితం నటించింది. సరోజా దేవి నటించిన హిందీ సినిమా 'ససురాల్'ను చూసిన ఉత్తరాది ప్రేక్షకులు ఆమెను "మద్రాస్ కా సుందరి" అని అభివర్ణించారు. తన జీవిత కాలంలో దాదాపు 200లకు పైగా సినిమాల్లో నటించి తన నట ప్రతిభను ప్రదర్శించి విమర్శకులను సహితం మెప్పించారు. తొలి తెలుగు సినిమా 'పెళ్లి సందడి' అయినప్పటికీ విడుదలైన తొలి తెలుగు సినిమాగా 'పాండురంగ మహత్యం' నిలిచింది. హిందీలో దిలీప్ కుమార్, సునీల్ దత్, రాజేంద్ర కుమార్, తమిళంలో ఎం జీ ఆర్, శివాజీ గణేషన్, జెమినీ గణేషన్, తెలుగులో ఎన్ టి ఆర్ లాంటి నాటి అగ్ర నటుల సరసన నటించి మెప్పించారు. ఒక్క ఎం జీ ఆర్తో కలిసి 30, శివాజీ గణేషన్తో 25 విజయవంతమైన సినిమాల్లో నటించింది మన సరోజా దేవి.

**సరోజా దేవి కుటుంబ, సినీ జీవితం:** ప్రముఖ బహుభాషా నటుడు కోట శ్రీనివాసరావు మృతి నుంచి తెలుగు ప్రేక్షకులు తేరుకోక ముందే మరో బహుభాషా నటి కూడా తన 87వ ఏట తుది శ్వాస విడవడం సినీ అభిమానుల మనసును కలిచి వేస్తున్నది. అలనాటి విశ్వ సుందరి తన నటన, అభినయాలతో ప్రేక్షకులను కట్టి పడేసి మంత్ర ముగ్గులను చేసిన బి సరోజా దేవి వయసు రీత్యా వచ్చిన అనారోగ్యాల కారణంగా బెంగుళూరులోకి తన నివాసంలో కన్ను మూసింది. సరోజా దేవి 19వ ఏటనే వంద సినిమాల్లో, 23వ ఏటనే 161 సినిమాల్లో నటించి ఏడు దశాబ్దాల పాటు సినీ పరిశ్రమలో తన అసమాన ప్రతిభను ర–ుజువు చేసుకుంది. శ్రీహర్షను వివాహమాడిన సరోజా దేవికి భువనేశ్వరి, ఇందిరా పరమేశ్వరి అనే ఇద్దరు కూతుర్లు, గౌతం రామచంద్ర అను కుమారుడు ఉన్నారు.

**పద్మ భూషణ్ పురస్కార గ్రహీత:** బి సరోజా దేవి నటించిన అనేక సాంఘీక, చారిత్రాత్మక, పౌరాణిక తెలుగు సినిమాల్లో భూకైలాస్, జగదేక వీరుని కథ, శ్రీ కృష్ణార్జున యుద్ధం, శ్రీ సీతారామకల్యాణం, దారుడు మూతలు, ఆత్మ బలం, అమరశిల్పి జక్కన్న, పండంటి కాపురం, విజయం మనదే, శకుంతల, దాన వీర శూర కర్ణ, నిరీక్షణ, యమధర్మరాజు, అల్లుడు దిద్దిన కాపురం, సామ్రాట్ అశోక లాంటి అనేక ప్రేక్షక ఆదరణ పొందిన సినిమాలు ఉన్నాయి. సరోజా దేవి నటనకు సమస్త భారతం అబ్బురపడింది. ఆమె నటనకు నిదర్శనంగా భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ(1967)', 'పద్మభూషన్(1992)', డా: రాజ్ కుమార్ జీవన సాఫల్య పురస్కారాల(2001)తో పాటు ఎన్ టి ఆర్ పురస్కారం(2009) కూడా పొందారు. సినీ సంఘాల్లో ప్రధాన భూమిక నిర్వహించిన సరోజా దేవి పలు దాతృత్వ కార్యక్రమాలను కూడా చేపట్టడం విశేషం.

తన ఏడు దశాబ్దాల సినీ జీవితంలో గాసిప్ల లేని, మచ్చలేని ధైర్యమైన మాహా నట రాణిగా ప్రత్యేకతను చాటుకున్నారు. వంటలు చేయడం, సరదాగా మాట్లాడడం, కాలానికి తగ్గట్లుగా తన నటనను

# సాఫ్ట్ టిష్యూ సార్కోమా

## మసులుతున్న కండరాలపై మౌన ప్రమాదం




సాఫ్ట్ టిష్యూ సార్కోమాలు అనేవి అరుదైనవైనా తరచూ గుర్తించబడని క్యాన్సర్ల వర్గానికి చెందుతాయి. ఇవి మన శరీరంలోని కనెక్టివ్ టిష్యూలలో అభివృద్ధి చెందుతాయి ు వీటిలో కండరాలు, కొవ్వు, రక్తనాళాలు, నరాలు మరియు తంతు కణజాలం ( ఉన్నాయి.

ఇవి శరీరంలో ఎక్కడైనా ఏర్పడవచ్చు, కానీ ఎక్కువగా చెయ్యి కాళ్ళు, ముఖ్యంగా తొడ భాగాల్లో కనిపిస్తాయి.

ఈ ట్యూమర్లు లక్షణాలు లేకుండా మౌనంగా పెరుగగల శక్తి కలిగి ఉ ఒడటంతో, చాలాసార్లు ఆలస్యంగా గుర్తించబడతాయి.

**సార్కోమా స్వభావాన్ని అర్థం చేసుకోవడం**

సాఫ్ట్ టిష్యూ సార్కోమాలకు 50కిపైగా విభిన్న రకాలు ఉన్నాయి.

ప్రతి రకం వేర్వేరుగా ప్రవర్తించడమే కాకుండా, చికిత్సకు ప్రతిస్పందన లోనూ తేడాలు ఉంటాయి.

ఇవి పెద్దవయస్సు వారి క్యాన్సర్లలో 1% కన్నా తక్కువగా ఉండటం వల్ల అరుదైన క్యాన్సర్లుగా పరిగణించబడతాయి.

ఈ క్యాన్సర్లు సాధారణంగా చిన్నగా, లోతుగా ఉండే విధంగా అభివృద్ధి చెందుతాయి, కాబట్టి వ్యాధి తీవ్రంగా మారే వరకు గుర్తించబడదు.

ప్రారంభ దశల్లో ఇవి శరీరవ్యాప్తంగా వ్యాధిలక్షణాలు లేకుండా మౌనంగా పెరుగుతాయి.

అలాగే, మొదట కనిపించే లక్షణం చాలా సందర్భాల్లో ఒక చిన్న ముద్ద ఇది నెమ్మదిగా పెరుగుతుందిగానీ నొప్పి కలిగించదు.

ఈ పెరుగుదలలు తరచూ కీళ్ళ నెమల్లు, ఫ్యాటి డిపాజిట్లు లేదా సాధారణ ఉబ్బరంగా భావించి పట్టించుకోరు.

ఇలా నిర్లక్ష్యం చేయడం చికిత్స ఆలస్యం కావడానికి దారి తీస్తుంది.

**గమనించండి:**

ఏదైనా ముద్ద/గడ్డ తరచూ పెరుగుతుంటే, నొప్పి కలిగిస్తే, సైజ్ ఐదు సెంటీమీటర్ల కంటే ఎక్కువైతే, వెంటనే వైద్య నిపుణుడిని సంప్రదించి ఇమేజింగ్ ద్వారా పరీక్ష చేయించుకోవాలి.

**నిర్ధారణ దశలు** ప్రారంభ దశలోనే సార్కోమాను గుర్తించడం చికిత్స విజయానికి కీలకం.

**మొదట వ్యాసంగ పరిశీలన :** తర్వాత MRI వంటి ఇమేజింగ్ పరీక్షలు

కోర్ నీడిల్ బయోప్సీ ద్వారా ఖచ్చిత నిర్ధారణ చేయడం

ఇవి ఆ తర్వాతి వైద్యం ప్రణాళికను రూపొందించేందుకు సహాయ పడతాయి. ఈ ప్రక్రియలో ఆంకాలజిస్ట్, రేడియాలజిస్ట్, పాథాలజిస్ట్ లాంటి విభాగ నిపుణుల సమన్వయం చాలా అవసరం.

ఫెఫాల్లో మెటాస్టసిస్ (క్యాన్సర్ వ్యాపించడాన్ని) గుర్తించేందుకు ఛాతీ ఇమేజింగ్ చేస్తారు. తరచూ పిఈటి – సిటి స్కాన్ ద్వారా క్యాన్సర్ యొక్క వ్యాప్తి, యాక్టివిటీని అంచనా వేస్తారు.

**చికిత్స విధానాలు:** శస్త్రచికిత్స (సర్జికల్ తొలగింపు) ప్రధాన చికిత్స మార్గం.

**లక్ష్యం:** ట్యూమర్ను పూర్తిగా తొలగించడం

అదే సమయంలో భాగాన్ని (చెయ్యి, కాలు) నిలుపుకోవడం

ఇప్పటి ఆధునిక లింబ్–సేవింగ్ సర్జరీల వృద్ధి వలన, అంగం తొలగించే అవసరాలు తగ్గాయి. ట్యూమర్ సైజు, గ్రేడ్ మరియు చుట్టుపక్కల వ్యాపించిన స్థాయిని బట్టి రేడియేషన్ లేదా కెమోథెరపీ జోడించవచ్చు.

**రేడియేషన్ థెరపీ** –

%సర్జరీకి ముందు లేదా తర్వాత ఇవ్వవచ్చు, ఇది ప్రాంతీయ పునరుద్భవం (లొకల్ రికరెన్స్) తగ్గించడంలో సహాయపడుతుంది.

**కెమోథెరపీ** – %ఉన్నత–గ్రేడ్ లేదా ఇతర అవయవాలకు వ్యాపించిన సార్కోమాల కోసం ఉపయోగిస్తారు. కానీ ఇది అన్ని రకాలకి అనివార్యంగా ఉపయోగించరు ు హిస్టోలాజికల్ రకం ఆధారంగా నిర్ణయిస్తారు. కొత్త టార్గెటెడ్ థెరపీ, సిస్టమిక్ మెడిసిన్స్ కూడా ఇప్పుడిప్పుడే పరిశో ధనలో ఉన్నాయి, ముఖ్యంగా తిరిగి వచ్చిన లేదా సాధారణ చికిత్సకు స్పందించని కేసుల కోసం.

**దీర్ఘకాలిక పర్యవేక్షణ మరియు ఆరోగ్య పరిరక్షణ :** చికిత్స అనంతరం వైద్య పర్యవేక్షణ నిరంతరం అవసరం, ఎందుకంటే క్యాన్సర్ మళ్లీ రావచ్చు లేదా ఆలస్యంగా ఇతర అవయవాలకు వ్యాపించవచ్చు.

మొదట వచ్చిన ట్యూమర్ స్థలానికి మరియు ఫెఫాలకి సాధారణంగా స్కానింగ్ చేస్తారు. కేవలం శరీరారోగ్యం మాత్రమే కాదు, భావోద్వేగ దృక్పథంతో పునరావాసం (రిహ్యాబిలిటేషన్) అవసరం.

ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, సైకాలజికల్ సపోర్ట్ ు ఇవన్నీ రోగి కోలుకునేందుకు ముఖ్యమైన భాగాలు.

**అవగాహన పెంపొందించాలి**

సాఫ్ట్ టిష్యూ సార్కోమాలపై అవగాహన కొరత కూడా ఆలస్యంగా గుర్తించడానికి ప్రధాన కారణం.

ఇది రోగులకే కాదు, కొన్ని సందర్భాల్లో మొదటి స్థాయి వైద్యులకూ వర్తిస్తుంది.

ఎప్పటికప్పుడు పెరుగుతున్న గడ్డలు/ముద్దలను నిర్లక్ష్యం చేయకూడదని ప్రజలకు తెలియజేయడం ద్వారా త్వరితమయిన వైద్య రిఫరల్ మరియు మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయి.

వైద్య నిపుణులు తక్కువ లక్షణాలు కలిగిన గడ్డల విషయంలో కూడా అనుమానం కలిగి ఉండాలి.

బహుళశాఖ నిపుణుల మద్దతుతో కూడిన ప్రత్యేక సెంటర్లకు రిఫర్ చేయడం,

గుర్తింపు నాణ్యతను మెరుగుపరచడంతో పాటు ఉత్తమ చికిత్స ప్రణాళికను అందించడానికి దోహదం చేస్తుంది.

సాఫ్ట్ టిష్యూ సార్కోమాలు అనేవి అరుదైనవి, కానీ తక్కువ లక్షణాలతో నిదానంగా అభివృద్ధి చెందే క్యాన్సర్లు.

వాటి త్వరిత గుర్తింపు కోసం నిపుణుల నిర్ణయశక్తి, సరైన పరీక్షలు, మరియు బహుళ శాఖల సమన్వయంతో కూడిన చికిత్స అవసరం.

ఈ విధంగా చికిత్స పొందిన రోగులు కదలిక, స్వయంప్రతిభ నిలుపుకుంటూ మంచి ఫలితాలను పొందవచ్చు.

ప్రజలలో, వైద్యుల్లో అవగాహన పెరిగితే మరియు సమయానికి రిఫరల్ జరిగితే, చికిత్స విజయశాతం పెరుగుతుంది ు జీవితాలూ కాపాడబడతాయి.

**డా. దీప్తి వినాయకి,**
**కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్,**
**హెచ్‌సిజి కేన్సర్ సెంటర్ – ఒంగోలు**



# దక్షిణసూర్యుడు

# పుణ్యార్జనలో దక్షుడు

**సూర్యుడు కర్కాటక రాశిలోకి ప్రవేశించడంతో దక్షిణాయనం మొదలైంది. ఇప్పటి నుంచి 6 నెలల పాటు అంటే మకర సంక్రాంతి వరకు కొనసాగుతుంది. మకర సంక్రాంతి రోజున ఉత్తరాయణం ప్రారంభమవుతుంది.**

**అంటే సూర్యుడి గమనాన్ని బట్టి కాలాన్ని 2 భాగాలుగా విభజించారు. భూమధ్యరేఖకు ఉత్తరం దిశలో సూర్యుడు కనిపిస్తే ఉత్తరాయణం అని, భూమధ్యరేఖకు దక్షిణ దిశలో కనిపిస్తే దక్షిణాయనం అని అంటారు. దక్షిణాయనం ప్రారంభం రోజునే కర్కాటక సంక్రాంతిగా జరుపుకుంటారు.%ు %కర్కాటక సంక్రాంతి నుంచి దక్షిణాయనం ప్రారంభం కాగా.. మకర సంక్రాంతి నుంచి ఉత్తరాయణం ప్రారంభం అవుతుంది. ఈసారి ఈ కర్కాటక సంక్రాంతి జూలై 16వ తేదీన మొదలైంది. సూర్యుడు, కుంభ, మకర, మీన, మేష, వృషభ, మిథున రాశుల్లో సంచరించినప్పుడు 6 నెలలు కూడా ఉత్తరాయణం ఉంటుంది. ఇక కర్కాటక, సింహ, తులా, కన్యా, వృశ్చిక, ధనుస్సు రాశుల్లో సంచరించినప్పుడు 6 నెలల కాలం కూడా దక్షిణాయనం ఉంటుంది.**

**అయితే మార్చి 21వ తేదీ, సెప్టెంబర్ 23వ తేదీ ఏడాదిలో ఈ రెండు రోజులు మాత్రమే సూర్యుడు సరిగ్గా తూర్పు వైపున ఉదయిస్తాడు.**

భారతీయ పంచాంగము ప్రకృతితో సహజీవనం చేసేది, ఆ కారణంగా చిగుళ్ళతో ప్రారంభమయ్యే ఆకురాలుకాలం తో పూర్తయ్యే సంవత్సరం మనకే ఉంది. చైత్ర మాసం, పౌర్ణమి, తిథి ఇలాంటివన్నీ ఆకాశంలో ప్రత్యక్షంగా కనిపించేవి. మిగిలిన కాలమానాల కు, సంవత్సర గణనా లకు ఆకాశంలో ప్రమాణం ఏమీ లేదు. తేదీలు మాత్రమే గుర్తు పెట్టుకుని తిథి సంస్కృతిని మరిచిపోతే సామాజిక స్థితి చాలా చాలా బాధాకరం.

భారత దేశం లో వేదాంగ మైన జ్యోతిషశాస్త్రం మానవులందరికీ అవసరమైన సహాయాన్ని చేస్తుంది. ఈ జ్యోతిష్య శాస్త్రం జాతక, ముహూర్త, సిద్ధాంత భాగాలే మూడు భాగాలుగా విస్తరించి ప్రచారంలో ఉంది. తరువాత ప్రశ్న శకునాల అనే భాగాలు చేరి పంచ స్కంద సమన్విత శాస్త్రంగా జ్యోతిష్యం అందరికీ శుభ ఫలితాలను అందిస్తోంది. వీనిలో జాతకభాగము, భూత భవిష్యత్ వర్తమాన రూపమైన త్రికాల విషయాలను తెలియజేస్తూ జీవన యాత్రకు తోడ్పడుతుంది. ముహూర్త భాగము కార్య సిద్ధిని, శుభఫలాలను సమకూర్చి సహాయం చేస్తుంది

సిదంతా భాగము పంచాంగ రూపం గా ఏర్పడి దైనందిన యాత్రలో అనేక విధాలుగా సహాయం చేస్తుంది. ఈ భాగాలన్నీ కాలానికి సంబంధించినవి. సమయ వేత్తలు కాలాన్ని సంవత్సరం, ఆయనం, రుతువు, మాసం, పక్షం, దినం



అని ఆరు విధాలుగా విభజించి ధర్మాచరణకు శ్రేయ ప్రాప్తికి మార్గాన్ని చూపినారు.

**ఇప్పుడు ముఖ్యంగా అయనం చూసినట్లయితే ఇది రెండు విధాలు**

1. ఉత్తరాయణం... సూర్యుని మకరసంక్రమణం మొదలుఆరు రాసుల్లో సంచారం వల్ల ఏర్పడేది ఆ సమయంలో భూమధ్యరేఖకు ఉత్తరంగా సూర్య సంచారం కనిపిస్తుంది
2. దక్షిణాయనం... సూర్యుని కర్కాటక సంక్రమణం మొదలు 6 రాసుల్లో సంచారం వల్ల ఏర్పడేది. ఆ సమయమ-ంలో భూమధ్య రేఖకు దక్షిణంగా సూర్య సంచారము కనిపిస్తుంది

ఈ రెండు ఆయనాలు కలిపితేనే సంవత్సరం అవుతుంది.

జ్యోతిషశాస్త్రం ప్రకారం సూర్యుడు గ్రహాలకు రాజు. అసలు జ్యోతిషంలో ఒక్క గ్రహం రాశి మారటానికి ఒక్కో కాల వ్యవధి వుంటుంది. అంటే చంద్రుడు మేష రాశి నుంచి వృషభరాశికి మారటానికి 2 1/2 రోజులు,
అక్కడనుంచి నుంచి మిధునాని కి
మారడానికి

సూర్య
www.suryaa.com



రెండున్నర రోజులు పడుతుంది. దాదాపు 12 రాశులు మారడానికి నెల రోజుల వ్యవధి పడుతుంది అనుకోవచ్చు. ఇక చూసినట్లయితే రాశి మార్పుకు శనిగ్రహం 2 1/2 సం పడుతుంది. రాహు, కేతువులకి 1 1/2 సం, రవికి నెల రోజులు, గురునికి ఒక సంవత్సరము ఇలా ప్రతి గ్రహానికి కొంత కాల పరిమితి వుంటుంది. అయితే ముఖ్యంగా సూర్యుడు నెలకి ఒక్కో రాశి చొప్పున (మేషాది మీనరాశులు) పన్నెండు రాశులలోనూ పన్నెండు నెలలు సంచరిస్తే మనకి సంవత్సర కాలం పూర్తవుతుంది.
సూర్యుడు ప్రతి నెలలోను ఒక రాశినుండి మరొక రాశిలోకి ప్రవేశిస్తుంటాడు. దీనికే 'సంక్రమణం' అని పేరు.
సూర్యుడు మేష రాశి ప్రవేశాన్ని జ్యోతిష ప్రకారం 'మేష సంక్రమణం' అని, సూర్యుడు వృషభ రాశి ప్రవేశాన్ని 'వృషభ సంక్రమణం' అని సూర్యుడు మిథున రాశి ప్రవేశాన్ని 'మిథున సంక్రమణం' అని సూర్యుడు కర్కాటక రాశి ప్రవేశాన్ని జ్యోతిష 'కర్కాటక సంక్రమణం' అని ఇలా ఏయే రాశుల్లో ప్రవేశిస్తే ఆయా సంక్రమణ కాలంగా చెపుతారు. సంక్రమణం అనే మాటకి 'ప్రవేశించటం' అని చెప్పొచ్చు. సూర్యుడు కర్కాటక సంక్రమణం చేసాడు అంటే సూర్యుడు కర్కాటక రాశిలోకి ప్రవేశించాడు అని అర్థం. ఇది సాధారణంగా జూలై 16వ తేదీ సుమారుగా ఈ కర్కాటక సంక్రమణాన్ని 'దక్షణాయన' మని అంటుంటారు. మనకి సంవత్సరానికి అయనములు రెండు.




ఒకటి ఉత్తరాయనం, రెండవది దక్షిణాయనం అని చెప్పుకున్నాము కదా ముందే. తర్వాత సూర్యుని సింహరాశి ప్రవేశం సింహ సంక్రమణం, తర్వాత కన్యా రాశి ప్రవేశం కన్యాసంక్రమణం, తులారాశి ప్రవేశం తులాసంక్రమణం ఇలా పన్నెండు రాశులలోనూ సూర్యుడు ప్రవేశించే కాలాన్ని ఆధారముగా ఆయా సంక్రమణంగా చెప్తాం. మకర సంక్రమణం(సంక్రాంతి), మకరరాశి ప్రవేశం! అయితే సూర్యుని మకర సంక్రమణమే 'ఉత్తరాయన పుణ్యకాలం' అంటారుకదా. సూర్యుడు కర్కాటక రాశిలోకి ప్రవేశించినప్పటినుంచి మకరరాశిలోకి ప్రవేశించేంతవరకు వుండే కాలం దక్షిణాయనం. ఈ ఆయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణంగా సంచరిస్తాడు. దేవతలకు ఉత్తరాయణం పగలు, దక్షిణాయనం రాత్రిగాను చెప్తారు. అదేవిధంగా ఉత్తరాయణం దేవతలకు, దక్షిణాయనం పితృదేవతలకు ప్రీతికరమని చెబుతారు. దక్షిణాయన సందర్భంగా సంక్రమణ స్నానాలు చేయడం, విష్ణు సహస్రనామ పారాయణం చేయడంతోపాటు దేవత ఆరాధన లు చేయడం. దక్షిణాయనంలో పింద ప్రదానాలు,పితృ తర్పణాలు చేయడం,సాత్వికాహారం భుజించటం మంచి ఫలితాన్నిస్తాయి. సూర్య గమణాన్నిబట్టి ఏడాదిలో 6 నెలలు ఉత్తరాయణం. 6 నెలలు దక్షిణాయనం. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు ఉత్తరాయణం. కర్కాటక రాశిలోకి ప్రవేశించినప్పుడు దక్షిణాయనం ప్రారంభమవుతుంది. సంక్రమణం ప్రవేశించిన తరువాత మొదటి 6 గంటల 49 నిముషములు పుణ్యకాలంగా, 2 గంటల 16 నిమిషములు అత్యంత పుణ్యకాలంగా శాస్త్రములందు చెప్పబడినది. ఆ సమయంలో స్నాన, దాన, జపాదులేవైనా అధిక ఫలితాలనిస్తాయి.
దక్షిణాయన ఆరంభ కాలమైన ఆషాఢంలో (పౌర్ణమి నాడు చంద్రుడు ఉత్తరాషాఢ/పూర్వాషాఢ సమీపంలోకి వచ్చే నెల) శుద్ధ ఏకాదశి నాడు శ్రీ మహావిష్ణువు పాల కడలిపై యోగనిద్రలోకి వెళ్లే సందర్భాన్ని తొలి ఏకాదశిగా పరిగణిస్తారు, ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున గురు పౌర్ణమి గా వ్యవహరిస్తారు, మహా భాగవతాన్ని రచించిన వేద వ్యాసుడు జన్మించిన రోజును వ్యాస పౌర్ణమి అని కూడా అంటారు. ఆ తర్వాత మాసాల్లో వరలక్ష్మీవ్రతం,రాఖీపండుగ శ్రీకృష్ణాజన్మ ష్టమి, వినాయక చవితి, దసరా, దీపావళి, శివకేశవులకు ప్రీతికరమైన కార్తీక, మార్గశిర మాసాలు, ధనుర్మాసం ఇవన్నీ దక్షిణాయనంలోనే వస్తాయి. ఆషాఢమాసంలో సూర్యుడు కర్కాటక రాశిలోకి ప్రవేశించడం ఖచ్చితంగా జరుగుతుంది. కర్కాటక రాశి ప్రవేశంతో దక్షిణాపథంవైపు సూర్యుడు పయనమవుతాడు. దక్షిణాయనంలో చేసే పితృసంబంధ కర్మలు నేరుగా ఆ పితృ దేవతలకుచేరెదే ఉత్తమమైనవి సరాసరి ఆ పితృదేవతలకు సకల నరకాలనుండి తొలగిస్తాయి. దక్షిణాయనంలో దేవతా ప్రతిష్ఠ, గృహ ప్రవేశం, ఉపనయనం, వివాహ కార్యాల్లాంటి శుభ కార్యాలను చేయడం మంచిది కాదంటారు. కానీ దక్షిణాయనంలో ఉగ్రదేవతా రూపాలను (అంటే సప్త మాతృకలు, భైరవ, వరాహా, నృసింహా, మహిషాసుర మర్దని, దుర్గ లాంటి) దేవతామూర్తులను ప్రతిష్ఠించవచ్చని వైఖానస సంహిత చెబుతోంది. కర్కాటక సంక్రమణ సమయంలో అంటే దక్షిణాయన ప్రారంభంలో పుణ్య స్నానాలు, జపతపాలు చేయడం ఎంతో మంచిది. ఆనాడు కులదైవాన్ని, లేదా శ్రీ మహా విష్ణువును పూజిస్తే ఆ ఏడాదంతా చేసే దోషాలు, పాపాలు వైదొలగుతాయి. వారి పితృదేవతలు స్వర్గాది సుఖలోకాలను చేరుకుంటారు.సంక్రమణ కాలంలో చేసే పుణ్య స్నానాల వలన రోగాలు నివారించబడడమే కాకుండాఅనేక ఇబ్బందులు కూడా నిర్మూలిస్తాయి
అయనమ్ అంటే ప్రయాణం. ప్రాచీన భారతీయులు ఈ దృగ్విషయాన్ని ఉత్తరాయణం మరియు దక్షిణామం అని అభివర్ణించారు. ఉత్తరాయణం 6 నెలలుదేవతలకు ఒకే రోజు, దక్షిణాయనం 6 నెలలు దేవతలకు ఒకే రాత్రి. ఈ విధంగా మానవులకు ఒక సంవత్సరం దేవతలకు 1 రోజుకు సమానం.
ముఖ్యంగా ఈ సంక్రమణ కాలం జపాలు కు, సాధకులకు మంచి అద్భుత ఆధ్యాత్మిక ఫలితాలనిస్తుంది అనటంలో సందేహంలేదు. ఈ సమయంలో చేసే దానాలు కూడా విశేష ఫలాలనిస్తాయి. అందుకే సర్వులకు మోక్షానికి ఉత్తరాయణం, ఇహానికి దక్షిణాయనం ప్రతీకలుగా భావిస్తారు. ఈరోజు పుణ్యనదీ స్నాన, దాన, జప, హెూమం అక్షయ ఫలాన్ని ఇస్తుంది అనటంలో అతిశయోక్తి లేదు.
శాస్త్రీయంగా చూసినా కూడా సూర్యకిరణాలు దక్షిణాయం నెలల్లో చాలా తక్కువ. ఇది మానవులలో రోగనిరోధక శక్తినితగ్గించి మరియు జీర్ణవ్యవస్థ లో మార్పు తెస్తుంది . మనం పాటించే సంప్రదాయాలు మరియు ఆచారాలు ఉపవాసం, ధ్యానం మరియు భగవంతుని ఆరాధన అత్యుత్తమమార్గాలు.
ఈ ఆచారాలుపాటిస్తే శరీరంలో రోగనిరోధక శక్తిని కలిగి ఉంటాం. వ్యాధులు దరిచేం

**– ఈడ్పుగంటి పద్మజారాణి**

## పూజలు - పరిహారాలు

**ఈ దక్షిణాయనం కాలంలో దానధర్మాలు చేయడం ఎంతో మంచిది. ఉగ్ర దేవతా రూపాలను పూజించడం కూడా శుభ ఫలితాలను ఇస్తుందని నమ్ముతారు. ఈ దక్షిణాయన సమయంలో రోజూ తులసితో శ్రీమహావిష్ణు పూజ, విష్ణు సహస్రనామ పారాయణ చేయడం వల్ల ఐశ్వర్యం, కుటుంబ సౌఖ్యం కలుగుతుందట. అలాగే.. సూర్య ఆరాధన, ఆదిత్య హృదయ పారాయణం చేయడం కూడా శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత కలిగిస్తాయని భావిస్తారు. గాయత్రి మంత్రం జపిస్తే కూడా అంతా శుభం జరుగుతుంది. ఇక పేదలకు అన్నదానం, పక్షులకు ఆహారం అందించడం వల్ల కూడా విశేషమైన శుభ ఫలితాలు ఉంటాయని పెద్దలు చెబుతారు.**



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# ‘శ్రావణలక్ష్మికి’ స్వాగత సత్కారమే ‘శ్రావణమాసము’

చైత్రాది పరిగణంలో ఆషాఢం తర్వాత వచ్చే ఐదవ మాసం ‘శ్రావణం’. ఈ నెలలో ఏ ఒక్కరోజో కాక నెలంతా ప్రతినాడూ పండుగే మరి. వ్రతాలు , పూజలు , నోములు ఈ నెలలో అధికం. ప్రతి శుక్రవారం ప్రతి ఇల్లాలు తానే మహాలక్ష్మి అయిపోతుంది. అంతేకాదు, ఆషాఢం అడ్డు తొగిపోయి కొత్త అల్లుళ్ళ రాకతో మరో పండుగగా భాస్లితుంది. జులై 25 ప్రారంభమైన శ్రావణమాసం ఆగష్టు 23 వరకు ఉండనుంది.

ఈ సంవత్సరం శ్రావణ మాసంలో జులై 29 5,12,19 తేదీలలో మంగళవారాలు వచ్చాయి. ఇవి శ్రావణ మంగళవారాలన్నమాట

జులై 25, ఆగష్టు 1,8,15,22, తేదీల్లో శుక్రవారలు వచ్చాయి. ఇది శ్రావణ శుక్రవారాన్నమాట.

విష్ణుమూర్తిది శ్రవణా నక్షత్రం. ఆయనకి ప్రియమైన మాసము. అలాంటి శ్రవణా నక్షత్రంతో కూడిన పూర్ణిమనే ‘శ్రావణ పూర్ణిమ’ అంటారు. అందుకే ఈ మాసానికి ఆ పేరు వచ్చింది. శ్రీకృష్ణుడు పుట్టిన మాసం కూడా ఇదే (కృష్ణాష్టమి). గరుడుడు అమృతభాండాన్ని సాధించింది ఈ మాసంలో ‘శుద్ధ పంచమి’ నాడు. హయగ్రీవోత్పత్తి జరిగింది ఈ మాసంలోనే. అరవిందయోగి పుట్టిందీ ఈ మాసంలోనే. బదరీనారాయణ, పెరుమాళ్, అళవందారు తదితరు తిరు నక్షత్రాలు ఈ మాసంలోనే .

శ్రావణ మాసంలో పుట్టినవారి గురించి యవన జాతకం ఏమంటుందంటే ‘సమర్థు, వేదోక్త కర్మ చేసేవారు– పుత్రులతో, కళత్రముతో, ధనంతో, ధాన్యంతో, ఆభరణాలతో ఎల్ల జనంచేత పూజింపబడుతారట.

మత్స్య పురాణాన్ని అనుసరించి శ్రావణ మాసంలో గృహ నిర్మాణం ఆరంభిస్తే భృత్యలాభం కలు గుతుంది.

శ్రావణ మాసంలో వారాలు, తిథులు రెండూ ప్రత్యేకమైనవే. వాటిని తెలుసు కొని దానికి తగినట్లు తమకి తోచినట్లుగా భక్తిశ్రద్ధలతో పూజించి అమ్మవారి ఆశీర్వాదాన్ని పొందాలి.

శ్రావణ మంగళవారాల్లో గౌరీదేవిని ఆరాధిస్తే, శ్రావణ పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారంనాడు చేసే ‘వరలక్ష్మి’ వ్రతం అత్యంత పుణ్యప్రదమైనదిగా మహిళలు భావిస్తారు. శ్రావణ మంగళ, శుక్రవారాలను పక్కకుపెడితే ఈ మాసంలో అనేకానేక విశిష్టతు ఉన్నాయి.

సోమవారంతో ఆరంభిస్తే శ్రావణ సోమవారాల్లో ‘శివుడి’కి అభిషేకాలు చేస్తారు. మారేడు దళాలతో పూజిస్తారు. కేవలం కూరగాయులు , పళు ్ళ తిని ఉపవాసం చేస్తారు. మంగళవారాలు కొత్తగా వివాహమైన స్త్రీలు శ్రావణ మాసంలోని ప్రతి మంగళవారం ‘మంగళ గౌరీ’ వ్రతాన్ని ఆచరిస్తారు. ఇలా ఆచరిస్తే జన్మ జన్మల్లో అమంగళం కలగకుండా ఉ ంటుందని విశ్వాసం భారతీయ స్త్రీలో గాఢంగా ఉంది. బుధవారంనాడు ‘విఘ్నేశ్వరుడి’ ని పూజిస్తారు. గురువారంనాడు ‘గురువుని దేవుళ్ళ’ని పూజిస్తారు. ఇక శుక్రవారానికి ఉన్న ప్రత్యేకత చెప్పనలవి కాదు.లక్ష్మికి, తులసికి పూజలు చేసేవారున్నారు. ఈ శ్రావణ శుక్రవార వ్రతం వల్ల పాపాలు పోవడమేకాక లక్ష్మీప్రసన్నులు కాగలరు. అందులో శ్రావణ మాసంలో పౌర్ణమి ముందు శుక్రవారం చాలా మహత్తు గలది. ఈ లక్ష్మి వ్రతం ధన, కనక, వస్తు, వాహనాది వృద్ధికి మూలం. ఇక శనివారాలు హనుమం తుని, వేంకటేశ్వరుని, శనీశ్వరుడిని పూజిస్తారు. అసలు వారానికి ఉన్న ఏడు రోజులో మాఘమాసం ‘ఆదివారానికి’, కార్తికమాసం ‘సోమవారానికి’, మార్గశిర మాసం ‘గురువారానికి’ మహత్తు కలవైతే ఇక శ్రావణ మాసంలో మిగిలిన నాలుగు వారాలు మంగళ, శుక్ర, శనివారాలు చాలా మహత్తు గలవిగా భక్తులు భావిస్తారు. శ్రావణమాసంలో శనివారంనాడు ‘పెద్ద తిరుపతి’ లో పూజా విశేషాలు అధికంగా జరు పుతారు. అసలు ద్విజులు జంధ్యాలు ధరించే ఆచారంగల మాసం ఇదే. రక్షాబంధం (రాఖీ పౌర్ణమి) ద్వారా అక్కా తమ్ము ళ్ళు, అన్నాచెల్లెళ్ళ మధ్య ప్రేమను దృఢతరం చేసే మంచి మాసం ‘శ్రావణం’. ప్రకృతి కూడా ఆహ్లాదకరంగా ఉంటుంది. వర్షాధారాల చే తామర పువ్వు, గిరి మల్లిలకు, ఇంద్ర ధనుస్సు, నెమళ్ళు, కప్పలు ... ఉ రుము, మెరుపు తో చాలా చాలా హాయిగా వుంటుంది.

శ్రావణ మాసంలో వారాలే కాదు, ప్రతి తిథికీ ఒక ప్రత్యేకత ఉంటుంది. ‘శ్రావణ శుద్ధ పంచమి’ నాగపూజకు ఉన్నతమైనది. ఈరోజు గోధుమ పాయసం చేసి నాగదేవతకు నివేదిస్తారు. ‘శ్రావణ శుద్ధ షష్టి’ రోజున సూపాదన వ్రతం చేసే ఆచారం కొన్ని ప్రాంతాల్లో ఉంది. అంటే పప్పు, అన్నం. ఆ రోజు శివుడిని పూజించి పప్పు, అన్నం నైవేద్యంగా భక్తు పెడతారు. దీనివల్ల ఆ కుటుంబానికి ఆయురారోగ్యాలు కలుగుతాయని విశేష నమ్మకం! ‘శ్రావణ శుద్ధ సప్తమి’నాడు సూర్యభగవానుని తప్పక పూజించాలిట. ఆనాడు చేసే జప, దాన, హెూమ్నా శుభఫలితాన్నిస్తాయని అంటారు. ‘శ్రావణ శుద్ధ అష్టమి’నాడు దుర్గావ్రతాన్ని ఆచరిం చడం చాలా మంచిది. శ్రావణ శుద్ధ దశమి’నే అంశా దశమి అంటారు. ఈ రోజు శివుణ్ణి పూజిస్తారు సంతానాన్ని ఆశించే స్త్రీలు . ‘శ్రావణ శుద్ధ ఏకాదశి’, దీన్నే పుత్ర ఏకాదశి అని అంటారు. ఈ రోజున నిష్టగా ఏకాదశి వ్రతం చేస్తారు. దీని అర్థం, ఉద్దేశం పేరులోనే ఉంది. సంతానాన్ని ఆశించే దంపతులు చేస్తారు. పుత్రునికై శ్రావణ శుద్ధ ద్వాదశినాడు అనంగుడికి పూజు చేస్తారు. దీన్నే అనంగ త్రయోదశి అని అంటారు. ఈనాడు ఎర్రరంగు పూలు, అక్షతతో రతీమన్మథును పూజిస్తారు అనేకమంది. ‘శ్రావణ శుద్ధ చతుర్దశి’ నాడు ‘శివుడి’ని పూజిస్తారు. ‘శ్రావణ శుద్ధ పౌర్ణమి’ నాడు రాఖీ. ఈ నెల లో వచ్చే ఒక్కో తిథికి ఒక్కో ప్రత్యేకత ఉంది. ఇక శ్రావణ తదియ, చవితి, బహుళాష్టమి చాలా పవిత్రమైనవిగా చెబుతూ ఉంటారు.



**శ్రావణ మాసంలో ఉపవాస దీక్ష...**

పండుగరోజుల్లో దైవానుగ్రహం కోసం సాధన, ధ్యానం అవసరం. సాధనకోసం శరీరం, మనస్సు రెండూ సిద్ధంగా వుండాలి. ఎంతో నియమ నిష్టలు పాటించే వ్యక్తి ఆహారం విషయంలో కొంత నియంత్రణ పాటించవచ్చునేమో కానీ, అనేక ఇతర కారణాల వల్ల నివారణ సాధ్యపడదు. ఆరోగ్యానికి ఇబ్బంది కూడా ఇలాంటి సందర్భాలో ఏర్పడవచ్చు.

ఉపవాసం అంటే కడుపు మాడ్చుకొని ఉండాల్సిన పనిలేదు. అయితే, సాత్త్విక మై న ఆహారం తీసుకోవాలి. ఉల్లి, వెల్లుల్లి, మాంసం, గుడ్డు వంటివి పనికిరావు. అన్నిరకాల పండ్లు, పాల తోచేసిన తీపి పదార్థాలు, పప్పు, వేరుశెనగ గుళ్ళు , జీడిపప్పు, గోధుమ, జొన్న పిండ్లతో చేసిన పదార్థాలు తీసుకో వాలి. దుంపలు తీసుకోవచ్చు. పండ్లరసాలు కూడా మంచివే. ఏవి తీసుకున్నా స్వచ్ఛమైనవి, వేడి మీద తీసుకోవడమే మంచిదని గుర్తించాలి. సువాసన ద్రవ్యాల తో ధూపంవేసిన వస్త్రాలు ధరించటం చాలా మంచిదని చెప్పాలి ఆరోగ్యానికి.

**మంగళగౌరీవ్రతం విధానం:**

శ్రావణ మంగళవారాల్లో మంగళగౌరీ వ్రతాన్ని ఆచరిస్తారు. అంటే శ్రావణ మంగళవారంనాడు గౌరీవ్రతం ఆచరిస్తే సౌభాగ్యం కలుగుతుంది. మాంగల్య బలమే కాదు వివాహయోగాన్ని కూడా గౌరీదేవి తనను అర్చించినవారికి ప్రసాదిస్తుంది. స్త్రీలు విహానంతరం ప్రథమ శ్రావణమాసం పుట్టింట, ఆ తర్వాత నాలుగు సంవత్సరాలు అత్తింట వ్రతాన్ని ఆచరించాలి.

అన్ని శుభాలనిచ్చేది... శివుని భార్య. అన్ని కోరిక కు తీర్చేది, ముగ్గురమ్మ మూపుటమ్మ, శ్రీ మహావిష్ణువు సోదరి అయిన గౌరీదేవికి నమస్కారం. మొదట శౌనకాది మహర్షుకు సూతువారు వివరించారు. నారదుడు ఈ మాహాత్మ్యాన్ని ‘సావిత్రి’కి ఉపదేశించాడు. ఆ మంగళగౌరీ మహాత్మ్యాన్ని శ్రీకృష్ణుడు ద్రౌపదికి ఉపదేశించాడు. పరాశక్తే మంగళగౌరిగా లోకంలో ప్రఖ్యాతి గాంచినది. ఆమంగళగౌరి కృపాకటాక్షాలు ఏ స్త్రీపై ఉంటాయో వారికి వైధవ్యం ఉండదు. సర్వవిధముల్కైన సౌభాగ్యాతో అలరారుతారు. ఆ మహాదేవిని శ్రద్ధాభక్తుతో అర్చించాలి.

**అసలు మంగళగౌరి ఉండే ప్రదేశాలు తెలుసా?**

పసుపు, కుంకుమ, పూలు, సుగంధాది మంగళద్రవ్యాలు, ఆవునేతితో ప్రకాశించే జ్యోతిలో కొలువై ఉంటుంది. ఆమెను కొలిచి సౌభాగ్యవంతుల్కైన, పావనుల్కైన స్త్రీలు ఎందరో ఉన్నారు.

త్రిపురాసురుణ్ణి సంహరించే ముందు ఈశ్వరుడు ‘గౌరీదేవి’ని పూజించాడు. అందువల్లే విజయాన్ని పొందాడు.

మంగళగౌరిని పూజింటంవల్లే కుజుడు మంగళవారానికి అధిపతి కాగలిగాడు. మనువంశానికి చెందిన ‘మందు’ డనే మహారాజు గౌరీదేవి వ్రత ప్రభావంతో చాలాకాలం భూలోకంలో సర్వసంపదతో రాజ్యమేలాడు.

ఓ ద్రౌపదీ! గౌరీదేవిని పూజించి వైధవ్యాన్ని తొగించుకొన్న ఒక అదృష్టవం తురాల్కైన యువతిథ చెబుతాను విను అంటూ శ్రీకృష్ణుడు ఇలా చెప్పాడు.

**వ్రత కథ:** పూర్వం మాహిష్మతీ నగరాన్ని పాలించే జయపాలుడనే రాజుకు సంతానం లేదు. ఈయన ఈశ్వర భక్తుడు. ఒకరోజు పరమశివుడు సన్యాసి వేషంలో వచ్చి ఆ రాజు భార్యకు సంతానం కలిగే మార్గాన్ని తెలియజేస్తాడు. ‘నీ భర్తను నీలివస్త్రాలు ధరించి అశ్వంమీద బయుదేరమను. ఆ అశ్వం ఎక్కడ్కైతే అలసి పడిపోతుందో అక్కడ తవ్వి చూడమను. అక్కడ ఒక బంగారు దేవాయం కనపడుతుంది. అందులో ఉన్న భగవతీదేవిని పూజిస్తే ఆమె తప్పక అనుగ్రహిస్తుంది. మీ దంపతులకు సంతానం కలుగుతుంది అని సన్యాసిరూపంలో ఉన్న ఈశ్వరుడు చెప్పి వెళ్ళిపోతాడు.

రాణి ఈ విషయాన్ని రాజుకు విశదీకరించింది. ఆయన అదేవిధంగా చేస్తాడు. భఘవతీదేవి ప్రత్యక్షమై వైధవ్యంగల కుమార్తె కావాలా? అల్పాయుష్కుడు, సజ్జనుడ్కైన కుమారుడు కావాలా? కోరుకోమని అంటుంది. తనకు కొడుకే కావాంటాడు ఆ మహారాజు. ఆవిధంగా అనుగ్రహించిన దేవి, “నా పార్శ్వదిక్కున ఉన్న గణపతి విగ్రహంవద్ద చూత వృక్షానికున్న ఫలాన్ని నీ భార్యకిమ్మ’ని చెబుతుంది. రాజు ఒక్క ఫలాన్ని కోయగానే మిగిలిన ఫలాలు మాయమవుతాయి. అందుకు కోపించిన విఘ్నేశ్వరుడు నీ కొడుకు పదహారవ ఏట పాముకాటుకు గురై మరణిస్తాడని శపిస్తాడు.ఫలితంగా రాణికి మగబిడ్డ పుడతాడు. అతడికి శివుడనే పేరు పెడతారు. పదహారేళ్ళ వయస్సు వస్తోంది కనుక మన బిడ్డకు వివాహం చేద్దామని ఆ ప్లివాడిని మేనమామతో కాశీ పంపిస్తాడు. శివుడు మేనమామతో కలిసి కాశీవెడుతూ మార్గమధ్యంలో ప్రతిష్ఠానపురం చేరతాడు. అక్కడ దేవాయంవద్ద విశ్రమిస్తాడు. ఇంతలో సుశీల అనే అమ్మాయి తన స్నేహితురాళ్ళతో ఆడు కుంటుంటే ఒకమ్మాయి కోపంతో సుశీల ను ‘రండా’ అని తిడుతుంది. మా ఇంట్లో రండ ఎవరూ ఉండరు. కారణం మా అమ్మ మంగళగౌరీ వ్రతం చేస్తుందని చెబుతుంది. ఆ మాటు మేనమామ వింటాడు. సుశీల తండ్రి పరమేశ్వరాయానికి వెళ్ళి నప్పుడు విగ్రహం వెనుక నిల బడి ‘నీ కుమార్తెను శివుడికి ఇచ్చి వివాహం చేయి’ అని చెబుతాడు శివుని మేనమామ. దైవం ఆ మాటు అన్నట్లుగా భ్రమపడి సుశీల తండ్రి తన కుమార్తెను శివుడికి ఇచ్చి వివాహం చేస్తాడు. సుశీల కు ఆ రాత్రి మంగళగౌరి కలో కనపడి ‘నీ భర్తను కాటువేయడానికి ఒక సర్పం వస్తుంది నీవు ఒక పాల కుండ పెట్టు. ఆ పాము పాలు తాగడానికి కుండలోకి ప్రవేశిస్తుంది. వెంటనే ఒక వస్త్రాన్ని కప్పి కట్టివేసి, రేవు నీ తల్లికి ఆ కుండను వాయనంగా ఇవ్వాలని చెబుతుంది.

గౌరీదేవి కలలో చెప్పిన విధంగానే జరుగుతుంది. ఆ తల్లి చెప్పినవిధంగానే ఆచరిస్తుంది సుశీల. ఆ తర్వాత ఆమె తల్లి కుండమీద గుడ్డను తొగిస్తే అక్కడ పాము ఉండదు. ఓ ముత్యాల దండ కనపడుతుంది. ఆవిధంగా పాము కాటు నుంచి తన భర్తను కాపాడుతుంది సుశీల . ఆ తరవాత సుశీ ల భర్తతో కలిసి గౌరీ వ్రతాన్ని ఆచరించి అత్తవారింటికి వెళుతుంది. గౌరీదేవి వ్రతాన్ని ఆచరిం చడం అతి భయంకరమైన వైదవ్యాన్ని తప్పించుకున్న సుశీల కథ ఇది. శ్రద్ధా సక్తులతో గౌరీదేవిని పూజించి ఈ వ్రతకథను చదువుకున్న స్త్రీల కు వైధవ్యం కలగదు. సకల సౌభాగ్యాలు కలుగుతాయని శ్రీకృష్ణుడు ద్రౌపదికి చెప్పాడు.

మంగళవారాల్లో గౌరీదేవికి పూజలు నిర్వహిస్తూ, పసుపు ముద్ద తయారుచేసి కుంకుమ అద్ది, పూలు , అక్షతలతో పూజలు నిర్వహించి కొత్తగా పెళ్ళయినవా రు మంగళగౌరీ వ్రతం చేసుకొని పెద్దల ఆశీస్సు అందుకుంటారు. కన్నెపిల్లలు మంచి భర్త రావాల ని కోరుతూ గౌరీదేవి పూజచేస్తే, వివాహితులు తమ వైవాహికబంధం సజావుగా, సక్రమంగా సాగాల ని కోరుతూ చేస్తారు. ఏది ఏమైనా ఈ “మంగళగౌరీ వ్రతం” ఈ శ్రావణ మాసం ఆరంభంలో వచ్చి స్త్రీలకు వరాల్ని ఇస్తుంది.

డా. ఈడ్పుగంటి పద్మజారాణి

స్పెషల్ ఆప్స్ 2' నీరజ్ పాండే హిట్ యాక్షన్ థ్రిల్లర్ సిరీస్కి మూడవ ఇన్స్టాల్మెంట్. 2020లో 'స్పెషల్ ఆప్స్' మొదటి సీజన్ రిలీజ్ అయింది. దీనికి మంచి రెస్పాన్స్ రావడంతో 'స్పెషల్ ఆప్స్ 1.5: ది హిమ్మత్ స్టోరీ' పేరుతో 2021లో సెకండ్ పార్ట్ ను రిలీజ్ చేశారు. ఇక ఇప్పుడు అదే జోష్ తో మూడవ సీక్వెల్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈసారి, రా అధికారి హిమ్మత్ సింగ్ (కే కే మీనన్) సైబర్ యుద్ధంలో కొత్త డిజిటల్ శత్రువును ఎదుర్కొంటాడు. మరి ముఖం లేని శత్రువుతో ఈ ఆఫీసర్ పోరాటం ఎలా ఉందో రివ్యూలో తెలుసుకుందాం.

**కథ**

కథ బుడాపెస్ట్లో జరిగే ఏఐ సమ్మిట్తో మొదలవుతుంది. ఇక్కడ భారత ప్రభుత్వ టెక్ సిస్టమ్స్ డిజైనర్ డాక్టర్ పియూష్ భార్గవ (అరిఫ్ జకారియా) కిడ్నాప్ అవుతాడు. అదే సమయంలో ఢిల్లీలో RAW ఏజెంట్ వినోద్ శేఖా వత్ హత్యకు గురవుతాడు. ఈ డబుల్ షాక్ నుంచి తేరుకుని ఇన్వెస్టిగేషన్ మొదలు పెట్టిన హిమ్మత్ బృందాన్ని%ొ% ఇదే కేసు హంగరీ, జార్జియా, బుల్గేరియా, డొమినికా, గ్రీస్ వంటి అంతర్జాతీయ లొకేషన్స్కు తీసుకెళ్తుంది. విలన్ సుధీర్ (తాహిర్ రాజ్ భసిన్) ఏఐ అండ్ సైబర్ వార్ఫేర్ నిపుణుడు.
భారత డిజిటల్ ఎకానమీని (UPI వంటివి) ధ్వంసం చేయడానికి కుట్రలు పన్నుతాడు. హిమ్మత్ తన టీమ్ ఫరూక్ అలీ (కరణ్ టాకర్), జూహీ కశ్యప్ (సాయామీ ఖేర్), అవినాష్ (ముజమ్మిల్ ఇబ్రహీం), రుహానీ (షిఖా తల్సానియా)తో కలిసి సుధీర్ ను ఆపడానికి ట్రై చేస్తాడు. అదే సమయంలో, అతని మాజీ ట్రైనర్ సుబ్రమ ణ్యం (ప్రకాశ్ రాజ్), ఫ్యామిలీ (గౌతమీ కపూర్, రేవతి పిళ్లై)కి సంబంధించిన సంఘటనలు అతన్ని మరింత ఒత్తిడికి గురిచేస్తాయి. ఈ గ్లోబల్ కాన్స్పిరసీని హిమ్మత్ ఆపగలడా? ఈ సైబర్ యుద్ధంలో గెలిచింది ఎవరు ? అనేది స్టోరీ.

**విశ్లేషణ**

గ్లోబల్ లొకేషన్స్ మధ్య ర్యాపిడ్ షిఫ్టింగ్ వల్ల నేరేటివ్ క్లారిటీ తగ్గింది. ఎవరు ఎక్కడున్నారు, ఎందుకు? అని కొంత కన్ఫ్యూజన్ గా అన్పిస్తుంది. సుబ్రమణ్యం (ప్రకాశ్ రాజ్) సబ్ప్లాట్ సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది. ఫలితంగ ఎమోషనల్ సీన్స్ లో ఎఫెక్ట్ తగ్గి, ప్రకాశ్ రాజ్ ట్రాక్ అవసరమా బ్రో అనే విసుగు కన్పిస్తుంది. క్లైమాక్స్ ట్విస్ట్స్ ప్రిడిక్టబుల్ గా ఉండడం నిరాశ పరుస్తుంది. హిమ్మత్ ఫ్యామిలీ డ్రామా థ్రిల్ ను డిస్ట్రాక్ట్ చేసింది. స్పై థ్రిల్లర్లో ఫ్యామిలీ డ్రామా ఎందుకో ? కే కే మీనన్ హిమ్మత్ సింగ్గా తన పర్ఫార్మెన్స్ తో దుమ్మురేపాడు. అతని ఐకానిక్ డైలాగ్ "యే సబ్ ముఝే కల్ బతానా" వినగానే స్టైల్ గ్యారంటీ. విలన్ సుధీర్గా తాహిర్ షో స్టీలర్. ప్రశాంతంగా ఉండే క్లాసికల్ మ్యూజిక్ లవర్గా కనిపిస్తూ, కాస్టిక్ కుట్రలు పన్నే విలన్గా అదుర్స్. ఏఐ, సైబర్, UPI డేటా బ్రీచ్ వంటి ఆధునిక థీమ్స్ సూపర్ రెలెవెంట్ గా ఉన్నాయి. ఈ సిరీస్ లో ఏఐ వల్ల జరిగే అనర్థాలు చూస్తే ఒళ్లు జలదరిస్తుంది. హంగరీ, జార్జియా, బుల్గేరి యా, డొమినికా వంటి గ్లోబల్ లొకేషన్స్ విజువల్ ట్రీట్ అని చెప్పొచ్చు.
7 ఎపిసోడ్లలో ఆల్మోస్ట్ ఒక్క నిమిషం కూడా డల్ మూమెంట్ లేదు. యాక్షన్ సీన్స్, డబుల్ క్రాసెస్, స్పై మిషన్స్ ఫుల్ థ్రిల్. అద్వైత్ నెమ్లేకర్ బీజీఎమ్ సాలిడ్ గా ఉంది. టెన్షన్ సీన్స్లో గూస్బంప్స్ గ్యారంటీ. కరణ్ టాకర్ (ఫరూక్), సాయామీ ఖేర్ (జూహీ), షిఖా తల్సానియా (రుహానీ) తమ పాత్రల్లో అదరగొట్టారు. రుహానీ హైదరాబాదీ హౌస్వైఫ్ కామెడీ మంచి రిలీఫ్ ఇస్తుంది.




ప్లస్ పాయింట్స్ : నటీనటులు, టైమ్లీ థీమ్, యాక్షన్ సీన్స్
మైనస్ పాయింట్స్ : ప్రిడిక్టబుల్ ట్విస్ట్స్, ఓవర్లోడెడ్ ఫ్యామిలీ డ్రామా

మొత్తానికి
సీజన్ 1, 1.5 ఇంటెన్సిటీతో పోలిస్తే, సీజన్ 2 కొంత ల్యాగ్ అనిపిస్తుంది. సీజన్ 1 లెవెల్ రీచ్ కాలేదు. కానీ ఈ పోలికలేవి లేకుండా చూస్తే ఈ వీకెండ్ కు కిరాక్ సిరీస్ సెట్టు.

---




గాలి జనార్ధన్ రెడ్డి కొడుకు కిరీటీ రెడ్డి హీరోగా ఎంట్రీగా ఇస్తూ చేస్తూ చేసిన సినిమా 'జూనియర్'. 'వైరల్ వయ్యారి' సాంగ్ తో ఈ సినిమాకి బాగా పబ్లిసిటీ జరిగింది. ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ఎలా ఉందో ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి :

**కథ :**

విజయనగరం అనే గ్రామానికి చెందిన పెద్ద మనిషి కోదండపాణి (వి రవిచంద్రన్). మంచితనం పేరుపై ఆస్తులన్నీ పోగొట్టుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతుంటాడు. అలాంటిది 45 ఏళ్ళ వయసులో అతని భార్య శ్యామల గర్భవతి అవుతుంది. దీంతో ఊర్లో వాళ్ళు రకరకాలుగా మాట్లాడుకుంటారు. ఆ అవమానాలు తట్టుకోలేక ఊరి నుండి వెళ్లిపోవాలని నిశ్చయించుకుంటారు. అయితే బస్సులోనే అతని భార్యకి పురిటి నొప్పులు వస్తాయి. తర్వాత బస్సులోనే ఆమె ఓ బిడ్డకు జన్మినిచ్చి ప్రాణాలు విడుస్తుంది. ఆ తర్వాత కొడుకుని ప్రాణానికి ప్రాణంగా పెంచుకుంటాడు కోదండపాణి. కానీ అతని కొడుకు అభి(కిరీటీ రెడ్డి) తండ్రి ప్రేమని చాదస్తంగా ఫీలవుతాడు.
అతనికి దూరంగా వెళ్ళిపోవాలి అనేది అతని కోరిక. అలాగే 60 ఏళ్లకు తగ్గ మెమోరీస్ పోగేసుకోవాలనేది అతని సిద్ధాంతం. ఈ క్రమంలో స్ఫూర్తితో ప్రేమలో పడతాడు. తర్వాత ఆమె జాబ్ చేస్తున్న కంపెనీలోనే ఇంటర్న్ గా జాబ్ సంపాదిస్తాడు. అయితే అభి ప్రవర్తన అతని బాస్ విజయ (జెనీలియా) కి అస్సలు నచ్చదు. దీంతో అతన్ని జాబ్ లో నుండి తీసేయాలని భావిస్తుంది. కరెక్ట్ గా విజయ సీఈఓ అయ్యే క్రమంలో అభి.. మాయ చేసి ఆమెను సీఈఓ అవ్వకుండా చేస్తాడు. ఈ నేపథ్యంలో విజయ గురించి అభికి ఓ షాకింగ్ నిజం తెలుస్తుంది. అసలు విజయ ఎవరు? ఆమె గతం ఏంటి? విజయతో అభికి సంబంధం ఏంటి? అనే ప్రశ్నలకి సమాధానమే మిగిలిన సినిమా.

**విశ్లేషణ :**

'జూనియర్' సినిమా ప్రమోషన్స్ లో దర్శకుడు రాధాకృష్ణ రెడ్డి గురించి అంతా చాలా గొప్పగా చెప్పారు. 3 ఏళ్ళ పాటు అతను తన ఫ్యామిలీకి దూరంగా ఉండి ఈ సినిమాని కంప్లీట్ చేశాడని అంతా అతన్ని ప్రశంసించారు. అయితే సినిమా స్టార్ట్ అయిన 20 నిమిషాలకే '3 ఏళ్ళు కష్టపడి తీసేంతలా ఇందులో ఏముంది?' అనే డౌట్ మొదలవుతుంది. క్రమక్రమంగా ఆ డౌట్ పెరుగుతుందే తప్ప దానికి ఆన్సర్ దొరకదు. 'కార్పొరేట్ సంస్థలో ఉండే హీరో%ొ% గ్రామానికి వచ్చి ఏదో ఉద్ధరించడం' అనే లైన్ మహేష్ బాబు 'మహర్షి' వంటి సినిమాల్లో చూశాం.
నితిన్ 'భీష్మ' కూడా ఆల్మోస్ట్ ఇలానే ఉంటుంది. కాబట్టి.. 'జూనియర్' లో కొత్తగా ఆశించడానికి ఏమీ ఉండదు. ప్రతి సీన్ ముందుగానే అంచనా వేసేయొచ్చు. కథ, కథనాలు ఇంప్రెస్ చేయకపోయినా.. నిర్మాణ విలువలు బాగున్నాయి. ఒకటి, రెండు పాటలు చూడముచ్చటగా ఉన్నాయి. యాక్షన్ ఎపిసోడ్స్ కూడా ఆకట్టుకుంటాయి. దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అక్కడక్కడా వర్కౌట్ అయ్యింది. 'వైరల్ వయ్యారి' పాటని బాగా పిక్చరైజ్ చేశారు. కానీ దాని ప్లేస్మెంట్ బాలేదు.

**నటీనటుల విషయానికి వస్తే..**

కిరీటీ రెడ్డి డెబ్యూ కోసమే తీసిన సినిమా ఇది. కాబట్టి సినిమా స్టార్టింగ్ నుండి ఎండింగ్ వరకు అతనికి ఎలివేషన్స్ పడుతూనే ఉంటాయి. అవి చాలా మందికి ఇబ్బందిగానే ఉంటాయి. డాన్సులు, ఫైట్స్ బాగా చేశాడు. ఎక్స్ప్రెషన్స్ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. శ్రీలీల గురించి చెప్పాలి అంటే 'ఆదికేశవ' 'ఎక్స్ట్రా..' 'రాబిన్ హుడ్' సినిమాల్లో చేసిన పాత్రలకి ఇందులో చేసిన పాత్ర కంటిన్యూషన్ గా అనిపిస్తుంది.
సెకండాఫ్ లో అయితే ఆమె ఒక్క పాటలో తప్ప ఎక్కడా కనిపించదు. బహుశా కాల్షీట్స్ అడ్జస్ట్ చేయలేకపోయిందేమో. జెనీలియాకి రీ ఎంట్రీకి కావాల్సిన పాత్ర పడింది. సినిమాకి ప్లస్ పాయింట్స్ లో ఈమె గురించి కూడా చెప్పుకోవాలి. రవిచంద్రన్ కూడా బాగా చేశారు. ఆమె నటనకి దూరమైనా ఆ లోటు కనబడనివ్వలేదు. కానీ లుక్స్ విషయంలో మేకప్ ఓవర్ అయిన ఫీలింగ్ కలుగుతుంది. రావు రమేష్, సత్య, వైవా హర్ష వంటి వాళ్ళు తమ స్థాయికి తగ్గ పెర్ఫార్మన్సులు ఇచ్చారు.
ప్లస్ పాయింట్స్ : జెనీలియా, ప్రొడక్షన్ వాల్యూస్, స్టార్ క్యాస్టింగ్, వైరల్ వయ్యారి సాంగ్
మైనస్ పాయింట్స్ : రొటీన్ కథ, సెకండాఫ్, క్లైమాక్స్

**మొత్తంగా :** ఈ 'జూనియర్' బి,సి సెంటర్ ఆడియన్స్ నే టార్గెట్ చేసి తీసిన సినిమా. కానీ వాళ్ళని కూడా ఇబ్బంది పెట్టే విధంగా ఈ సినిమా సాగుతుంది.

---

2018 లో దగ్గుబాటి రానా సమర్పణలో 'కేరాఫ్ కంచెరపాలెం' అనే సినిమా వచ్చింది. సైలెంట్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా క్రిటిక్స్ ను మెప్పించింది. థియేటర్లలో కూడా బాగానే నిలబడింది. ఇదే కాంబినేషన్లో ఇప్పుడు 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే సినిమా రూపొందింది. జూలై 18న ఈ సినిమా రిలీజ్ అయ్యింది . ఫస్ట్ లుక్, టీజర్, ట్రైలర్ వంటివి ఆకట్టుకున్నాయి. కంటెంట్ పై ఉన్న నమ్మకంతో 2 రోజుల ముందే ప్రెస్ కి ఈ సినిమా చూపించాడు రానా. మరి సినిమా వారిని మెప్పించిందా? లేదా? అనేది ఈ రివ్యూ

**కథ :**

అప్పన్న(రవీంద్ర విజయ్) కొత్తపల్లి గ్రామంలో ఉండే జనాలకి అప్పులిచ్చి.. వాళ్ళ నుండి భారీగా వడ్డీలు వసూలు చేస్తూ ఇబ్బంది పెడుతూ ఉంటాడు. అతని వద్ద పనిచేసే రామకృష్ణ(మనోజ్ చంద్ర) మంచివాడే. మరోపక్క అతని రికార్డింగ్ డాన్స్ కంపెనీ నడుపుతూ ఉంటాడు. అప్పన్న జనాలను టార్చర్ పెడుతుంటే.. చూసి తట్టుకోలేక కొంతమందికి ఆర్థిక సాయం కూడా చేస్తుంటాడు.రామకృష్ణకి సావిత్రి(మౌనిక టి) అంటే చాలా ఇష్టం. ఆమె ఊరిపెద్ద, జమీందారు రెడ్డి(బెనర్జీ) మనవరాలు.సావిత్రి ప్రేమ పొందడానికి మధ్యలో అందం(ఉషా బోనెల) సాయం కోరతాడు రామకృష్ణ. ఈ క్రమంలో ఊర్లో జనాలు అందంపై రామకృష్ణ కన్నేశాడు అని భావించి ఊరిపెద్ద రెడ్డి సలహా మేరకు వీరిద్దరికీ పెళ్లి చేసేయాలని తీర్మానించుకుంటారు. అందుకు అందం కూడా ఓకే అంటుంది. తనకి రామకృష్ణ కంటే అందగాడు దొరకడు అనేది ఆమె అభిప్రాయం. సరిగ్గా వీళ్ళ పెళ్లి అయిపోతుంది అనుకుంటున్నా టైంలో అప్పన్న ఎంట్రీ ఇచ్చి అందం తల్లిదండ్రులను తన అప్పు తీర్చమని అడుగుతాడు. వాళ్ళ దగ్గర డబ్బు లేకపోవడంతో రామకృష్ణని తీసుకుని వెళ్ళిపోతాడు. ఓ రకంగా రామకృష్ణకి సాయం




చేయడానికే అక్కడికి వెళ్తాడు అప్పన్న. సావిత్రితో కచ్చితంగా నీ పెళ్లి చేస్తాను అని రామకృష్ణకి హామీ ఇస్తాడు. ఆ తర్వాత అక్కడ నుండి వెళ్ళిపోతున్న క్రమంలో తన బండితో సహా ఓ గుంటలో పడి చనిపోతాడు. ఆ తర్వాత రామకృష్ణ జీవితం ఎలా మారింది? అనేది మిగిలిన కథ

**విశ్లేషణ :**

'కేరాఫ్ కంచెరపాలెం' లో వేశ్యగా ముస్లిం అమ్మాయిగా నటించిన ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకురాలు, నిర్మాత కూడా. ఆ సినిమాలానే ఈ సినిమాని కూడా రస్టిక్ గా తీయాలని ఆమె ప్రయత్నించారు. ఫస్ట్ హాఫ్ అంతా కాన్ఫ్లిక్ట్ పాయింట్ లేకుండానే సాగిపోతుంది. కథ, కథనాల పై అవగాహన లేకపోవడం వల్ల ఆడియన్స్ కొంచెం కన్ఫ్యూజన్ తోనే సినిమాని చూస్తారు. ఇంటర్వెల్ బ్లాక్ వద్ద ఓ షాక్ ఇచ్చారు. దాని వల్ల సెకండాఫ్ పై మరింత అనుమానం రేకెత్తించినట్టు అయ్యింది.
ఇక సెకండాఫ్ ని చాలా వరకు సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది. అయితే సీరియస్ గా ఓ మెసేజ్ ఇవ్వడానికి కూడా ప్రయత్నించారు. భయం, ఆశ, నిస్సహాయ స్థితుల్లో మనుషులు ఎలా ప్రవర్తిస్తారు? ఏ సమస్యలు లేవు అని తెలిస్తే.. ఎలా తెగిస్తారు? వంటి ఇంట్రెస్టింగ్ పాయింట్స్ ను టచ్ చేస్తూ కథని నడిపించారు. కానీ ఇవన్నీ ఫోకస్డ్ గా సినిమా చూసిన వాళ్లకి మాత్రమే కనెక్ట్ అయ్యే అంశాలు. సినిమాని ఓ ఎంటర్టైన్మెంట్ గా భావించే ప్రేక్షకులు వీటికి కనెక్ట్ అవ్వలేరు.
క్లైమాక్స్ కూడా హడావిడి గా ముగిసిన ఫీలింగ్ కలుగుతుంది. మణిశర్మ సంగీతంలో రూపొందిన పాటల్లో 90 లలో వచ్చిన సినిమా పేర్లు గుర్తు చేస్తూ ఉండే పాట ఆకట్టుకుంటుంది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అంత ఇంపాక్ట్ చూపలేదు. సినిమాటోగ్రఫీ కూడా వీక్ గా ఉంది. కొన్ని సీన్లలో కట్లు, సీన్ టు సీన్ జంప్ వంటివి కరెక్ట్ గా సెట్ అవ్వలేదు. సాంకేతిక లోపాలు ఇంకా చాలానే కనిపించాయి. నిర్మాణ విలువలు చెప్పుకోదగ్గ స్థాయిలో ఏమీ లేవు.

**నటీనటుల విషయానికి వస్తే..**

ఉషా బోనెల ఎక్కువ మార్కులు కొట్టేస్తుంది. ఈమె లుక్స్ చాలా సహజంగా అనిపిస్తాయి. సీరియస్ గా పాత్ర అయినా ఆడియన్స్ ని నవ్విస్తుంది. ఈ పాత్రతో ఆడియన్స్ ఎక్కువగా ట్రావెల్ అవుతారు అనడంలో అతిశయోక్తి అనిపించుకోదు. తర్వాత రవీంద్ర విజయ్ బాగా చేశాడు. బెనర్జీకి కూడా చాలా కాలం తర్వాత ఓ మంచి పాత్ర దొరికింది. హీరో మనోజ్ చంద్ర బాగానే చేశాడు. మోనికా పాత్ర అంతంత మాత్రమే. మిగతా నటీనటులు ఓకే..!

ప్లస్ పాయింట్స్ : ఫస్ట్ హాఫ్ లో కొన్ని సన్నివేశాలు, నటీనటుల పనితీరు, ఇంట్రెస్టింగ్ లైన్
మైనస్ పాయింట్స్ : డైరెక్షన్, నిర్మాణ విలువలు, సెకండాఫ్

మొత్తంగా.. 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ఓ మంచి పాయింట్ తో రూపొందిన రస్టిక్ మూవీ. ఓటీటీలో అయితే ఇలాంటి కంటెంట్ కి ఒక రెస్పెక్ట్ ఉంటుంది. కానీ థియేటర్లలో ఆ రెస్పెక్ట్ దొరకదు.



సూర్య
www.suryaa.com

## 20. 7.2025 నుంచి 26.7.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)



### మేషరాశి

అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు
కృతిక 1వ పాదము

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా జీవిత భాగస్వామితో, కుటుంబములోని సభ్యులతో అనవసర వాదనలకు దూరంగా ఉండాలి, వ్యాపార వ్యవహారములలో, స్నేహ సంబంధాలలో తగిన జాగ్రత్తలు అవసరం. ఆర్థిక విషయాలలో ఆటంకాలు, వాగ్దానాలు నిలుపుకోవడంలో ఇబ్బందులు, అనవసర ఖర్చులు కుటుంబ వ్యవహారాల్లో చికాకులను పెంచుతాయి. వారం మధ్యలో పౌరుషం పెరుగు తుంది నాయకత్వ లక్షణాల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. వ్యక్తుల సహకారాన్ని పొందుతారు. నూతన గృహ వాహనములకు, రుణముల కొరకు ప్రయత్నాలుచేస్తారు. వారాంతంలో అధిక ఖర్చులు నియంత్రణ అవసరం కుటుంబ స్త్రీల సహకారాన్ని పొందుతారు. మానసిక ప్రశాంతత తనే పెంచుకోవాలి. విందు వినోదాల్లో పాల్గొంటారు, పూర్వ రుణములు చెల్లిస్తారు. సంతానము అభివృద్ధి కొరకు, ఇన్వెస్ట్మెంట్స్ కొరకు ప్రణాళికలు . . మంచి ఫలితాల కొరకు దత్తాత్రేయుని ఆరాధన మంచిది



### వృషభరాశి

కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు
మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా ఉల్లాసంగా ఉత్సాహంగా కొత్త పనులు మొదలు పెడతారు. భాగస్వామి వ్యవహారాల మీద దృష్టి సారిస్తారు. జీవిత భాగస్వామి సహకరిస్తారు. మానసిక ప్రశాంతతను పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు, అనవసర ఖర్చులను కొంతమేర నియంత్రించుకో గలుగుతారు. ఆరోగ్య విషయంలో ఖర్చులు. రహస్య శత్రువుల విషయంలో జాగ్రత్తలు అవసరం, బాతృ వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. వారం మధ్యలో కుటుంబ వ్యవహారాలలో, ఆర్థిక విషయాలలో అనవసర వ్యక్తుల ప్రమేయాన్ని అధిగమించడానికి ప్రయత్నం చేస్తారు. భాగస్వామి కుటుంబ సభ్యులతో అభిప్రాయ బేధాలుకు దూరంగా ఉండాలి. దీర్ఘకాలిక అనారోగ్యాలను అధిగమించాలి అన్న విధానాల్లో శ్రద్ధ తీసుకుంటారు. వారం చివరిలోనూతన వాహన కొనుగోలు కొరకు, భాగస్వామికి బహుమానాల కొరకు వెచ్చిస్తారు. విద్యార్థులకు పోటీ తత్వం పెరుగుతుంది,



### మిధునరాశి

మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ఫలితములు గమనించగా మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆర్థిక ఖర్చులు నియంత్రించు కోవడానికి ప్రయత్నం చేస్తారు, సంతాన ఆరోగ్య సంబంధమైన, పెట్టుబడులు విషయాలలో, కొంత చికాకులు. ఉద్వేగాల అధికంగా ఉంటాయి. సమయానికి ఆహార స్వీకరణ విశ్రాంతి అవసరం, వృత్తిపరమైన ప్రయాణములు. జీవిత భాగస్వామి తోను వారి యొక్క బంధువులతో మాట్లాడేటప్పుడు, అనవసర అపార్థములకు లోను కాకుండా జాగ్రత్తలు అవసరం. పౌరుషం నాయకత్వ లక్షణాలు ఆదిపత్య ధోరణిని విడనాడాలి. చిన్న చిన్న విషయాలకి కలహములు, అపార్థములు ఏర్పడే అవకాశం ఉన్న రిత్య జాగ్రత్తలు అవసరం. మధ్యలో వాతావరణం అనుకూలంగా ఉంటుంది, ముఖ్యంగా తోబుట్టులతో, భాగస్వామితో అనవసర అపార్థములు తగ్గుతాయి ప్రయాణములు చేయునప్పుడు, ముఖ్యంగా డ్రైవింగ్ సందర్భాలలో విష్ణు: గరుడ వాహన అనే శ్లోకాన్ని పట్టించడం మేలు.



### కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా లాభ చంద్ర సంచారముచే మంచి ఆలోచనలు, సంతానముతో అనుబంధము అనుకూలత, సృజనాత్మకత పెరుగుతుంది పెరుగుతుంది, షాపింగులు విందు వినోదాలు, మంచి ఖర్చులు ఆనందాన్ని ఇస్తాయి. ఎదురు చూస్తున్న వర్తమానాలు దూర ప్రదేశాల నుంచి అందుకుంటారు. ఒక వార్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. సంతానం నుంచి బహుమతులు అందుకుంటారు, గృహ వాహన, తల్లి ఆరోగ్యం, వ్యవసాయ సంబంధం అంశాలు కొంత అసౌకర్యం, మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు విద్య మీద దృష్టి అవసరం. వారం మధ్యలో అనవసర ఖర్చులు, వాగ్వాదములకు దూరంగా ఉండాలి. దీర్ఘకాలిక పెట్టుబడుల కొరకు ప్రయత్నాలు చేస్తారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యము తగదు, వారం చివరిలో,మాటలతో పనులు సాధించుకుంటారు.



### సింహరాశి

మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు
ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలోనూతన వాహనాలు, గృహములు సంబంధించిన అంశముల మీద విస్తృతంగా దృష్టి సారిస్తారు. ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన విషయాలలో, ముఖ్యంగా గవర్నమెంట్ సంబంధించిన పనులలో సామాన్య ఫలితాలు. వృత్తిపరమైన విషయాల మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు గృహ వాతావరణం, వాహన సంబంధ విషయాలు కొంత అసౌకర్యంగా ఉంటుంది. గురువులు పెద్దలు ఆశీర్వచనాలు, ఉన్నత విద్య కొరకు విదేశీ ప్రయాణాలకి కొంత అవకాశములు. ఆర్థిక సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి, ముఖ్యంగా విదేశాలలో ఉండే తోబుట్టువులు, స్నేహితులు సహకారం కూడా అందుకుంటారు. వారం చివర్లో విద్యార్థులకు విద్యాసంబంధమైన విషయం మీద దృష్టి సారించాలి. వృత్తికి సంబంధమైన విషయాలలో ఆకస్మిక ఖర్చులు, ప్రయాణాలు చికాకులు ఇబ్బంది కలిగిస్తాయి. కొంత సంతాన సంబంధ ఖర్చులు పెరుగుతాయి,



### కన్యారాశి

ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు
చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభం మాటలు విషయంలో కుటుంబ వ్యవహారాలలో, గృహ వాతావరణంలో కుటుంబ సభ్యులతో, ఆర్థిక అంశాలలో తగిన విధంగా ఆచితూచి వ్యవహరించాలి. కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. వృత్తికి సంబంధించిన విషయాలలో ప్రయాణాలకు అవకాశం. బాధ్యతలు పెరుగుతాయి. సహకార లబ్ధి, ఆశించిన ఫలితాలు పొందుతారు ఆర్థిక విషయాలు అనుకూలం, ఎంతగానో ఎదురు చూస్తున్న విషయాలలో దూర ప్రదేశము నుంచి ఆసక్తికరమైన సమాచారాన్ని అందుకుంటారు. అలవాట్లకి కూడ దూరం మంచిది. ఆకస్మిక చికాకులు ఇబ్బంది పెట్టే విధానం. అనవసరమైన ఖర్చు. ముఖ్యంగా శ్రమ అధికంగా ఉంటుంది, ఒత్తిడి, బంధు వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. మరిన్ని మంచి ఫలితములు కొరకు గణేష్ ఆరాధన, దేవాలయ సందర్శన మంచిది.



### తులారాశి

చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం, ఆరోగ్యము తగిన శ్రద్ధ తీసుకోవాలి. చాలాకాలంగా ఎదురు చూస్తున్న ఆర్థిక విషయాలు ,మైత్రి బంధాలు సామాన్యం. ఆర్థిక సంబంధమైన విషయాలలో వాగ్వాదాలలో, అనవసరమైన ఖర్చులకి దూరంగా ఉండాలి, వైరాగ్యాన్ని అధిగమించాలి. వృత్తిపరమైన విషయాల్లో తగిన శ్రద్ధ తీసుకొని ముందుకు వెళ్లాలి. ఆధ్యాత్మికత పెరుగుతుంది, దైవ చింతన సంకల్ప బలంతో అనుకున్నది సాధిస్తారు. విదేశీ వ్యవహారాలకు సంబంధించిన విషయాలలో ధన రాబడి, తండ్రి ఆరోగ్యం, ఆకస్మిక విషయాలు, విదేశీ వ్యవహారాలు, ఉన్నత విద్య, వ్యాపార వ్యవహారాలు కొంత ఆందోళనను, అశాంతిని కలిగిస్తాయి. నిరాశ నిస్పృహలను అధిగమించాలి, మానసిక ప్రశాంతతను పెంపొందించు కునేందుకు యోగా మెడిటేషన్ చేయాలి. వారము చివరిలో నెట్వర్క్ ను పెంపొందించుకుంటారు. ఎదురు చూస్తున్న సంతోషకరమైన వార్తలు అందుకుంటారు



### వృశ్చిక రాశి

విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు
జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో మిత్రుల సహకారం, పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి. రోగ నిరోధక శక్తి, శత్రు రోగ రుణాల మీద విజయాన్ని సాధిస్తారు. సంఘంలో గుర్తింపు గౌరవం, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన పనుల జరగడానికి సూచనలు. ఆశించిన పనులలో విజయం, ఆర్థిక లాభం, ఆగుతూ వస్తున్న అనేకమైన పనులు ముందుకు వెళతాయి. అనవసరమైన ఖర్చులు నియంత్రిం చుకో గలుగుతారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగు తారు. మీ మీద మీకు నమ్మకం, స్థిరమైన అభిప్రాయాలు. మధ్యలో వ్యాపార విస్తరణ స్నేహ సంబంధాలు బలపడ తా యి, నూతన పరిచయాలు విందు వినోదాలు, భాగస్వా మ్య వ్యవహా రాలలో పెట్టుబడులకి ఆలోచనలు, జీవిత భాగస్వామితో నూతన ప్రదేశాలకి వెళ్ళడానికి అవకాశాలు. వారం మధ్యలో ప్రయాణాల్లో చికాకుల్ని, అధిగమించాలి. ఆకస్మికంగా అనవసరమైన ఖర్చు, ఆరోగ్య సంబంధ విషయాలలో శ్రద్ధ, ముఖ్యమైన విషయాలు వాయిదా మానసిక అశాంతి.



### ధనస్సు రాశి

మూలా 1,2,3,4 పాదములు -
పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము

వారం ప్రారంభంలో ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది, శత్రువుల మీద విజయం సాధిస్తారు. కోర్టు వ్యవహారాలు, ఆర్థిక విషయాలు, పోటీలు అనుకూలం, రుణాలు చెల్లిస్తారు, వృత్తిని పుణ్యాలను పెంచుకుంటారు. సంతానమునకు అభివృద్ధి, ఆర్థిక విషయాల కోసం ఎక్కువ ఆలోచనలు చేస్తారు. తగిన గుర్తింపు గౌరవం. భాగస్వామి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మైత్రి బంధాలు బలపడతాయి. కంటి ఆరోగ్యం లో శ్రద్ధ తీసుకోవాలి, ఆహార నియమాలు పాటించాలి, ఆకస్మిక: విమర్శలకు, సోదర వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. మధ్యవర్తిత్వం పనికిరాదు. వారం చివరిలో వృత్తి సంబంధమైన విషయాలలో అధిక శ్రమతో ముందుకు వెళతారు. ఉన్నత స్థాయి వ్యక్తులతో మాటామంతి. ప్రయాణాలకు అవకాశం, ఆలోచనలు ఫలిస్తాయి, నూతన వృత్తులకు ప్రయత్నం చేసే వారికి మంచి అవకాశాలు. గౌరవం బాధ్యతలు పెరుగుతాయి. మరిన్ని మంచి ఫలితాలు కొరకు విష్ణు సహస్రనామ పారాయణ మంచిది



### మకరరాశి

ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు
ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలోశ్రమ అధికం. కంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి, వృత్తికి సంబంధించిన విషయాలలో, భాగస్వామ్య వ్యవహారాలలో ఉన్నత స్థాయి వ్యక్తుల యొక్క సహకారాన్ని ఆశిస్తారు. వ్యాపార విస్తరణ కోసం, సంతాన సంబంధ విషయాలలో, నూతన ఇన్వెస్ట్మెంట్స్ కొరకు ఆలోచనలు చేస్తారు, .వారం మధ్యలో దూర ప్రయాణానికి, ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే వారికి విదేశీ అవకాశా ములు. ఇతరుల సహకారాన్ని తీసుకునేటప్పుడు వైరాగ్య ధోరణిని వదిలేయాలి. తోబుట్టువులుతో వైరికి దూరంగా ఉండాలి. ఆర్థికపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. వారము చివరిలో దూర ప్రదేశాల నుంచి సమాచారాలు కొంత అందుతుంది. పౌరుషం పెరుగుతుంది ఆకస్మిక విషయాలు, ముఖ్య మైన అంశాలలో ఆలస్యాలు ఆటంకాలు, ఆరోగ్య విషయంలో శ్రద్ధ, ప్రయాణాలలో చికాకులు, అనవసరమైన వ్యయాలు, ఆశించిన అంశాలలో చాలా శ్రమ ఫలితాలు ఇస్తాయి.



### కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో గమనించగా విద్యార్థులు విద్య మీద దృష్టిని కేటాయించాలి. గృహ వాహన రిపేర్ల కొరకు శ్రద్ధ. స్త్రీ సంతానం అభివృద్ధి. పురుష సంతానం మీద, వారి అలవాట్లు, అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిని కేటాయించాలి. మానసిక ప్రశాంతత కొంత తక్కువగా ఉంటుంది. గృహ వాతావరణం అసౌకర్యంగా ఉంటుంది, ప్రశాంతత తక్కువ, పెద్దల ఆరోగ్యశ్రద్ధ తీసుకుంటారు, అసంతృప్తి అధికంగా ఉంటుంది ఉన్నత స్థాయి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. వారం మధ్యలో పందెములు, బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. గవర్నమెంట్ పనులలో ఉన్నత స్థాయి అధికారులు రాజకీయ నాయకుల సహకారాన్ని కోరుకుంటారు. ఉన్నత విద్య కొరకు విదేశీయానానికి శ్రమ చేస్తారు. వారం చివరిలో పనులు కొంతవరకు ముందు కదులుతాయి. కుటుంబసభ్యుల, భాగస్వామి సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. వ్యాపారాన్ని సహకారంతో వృద్ధి చేసుకునే ఆలోచనలు. వృత్తిపరమైన విషయాల అభివృద్ధి



### మీన రాశి

పూర్వాభాద్ర 4వ పాదము -
ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా ముఖ్య వ్యవహారాలలో శక్తి సామర్థ్యాలను పెంచుకుంటూ ముందుకు వెళ్ళడానికి కృషి చేస్తారు. దగ్గర ప్రయాణాలకు అవకాశం, వ్యక్తిగత ఆరోగ్యవిషయంలో, అధికఖర్చులు, వృత్తిపరమైన చికాకులు, ముఖ్యముగా కుటుంబ వ్యవహారాలు ఊహించని ఇబ్బందులను పెంచుతాయి. వారం మధ్యలో డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనమునకు సంబంధించిన ఇబ్బందులు, అధికం. గృహ వాతావరణం అసౌకర్యం, ప్రశాంతత తక్కువగా ఉంటుంది. వృత్తిపరమైన విషయాలలో ముఖ్యంగా సమయాలు అనవసర గందరగోళం. ఆరోగ్య ఆహార శ్రద్ధ చాలా అవసరం. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. వృత్తిపరంగా అనవసర వ్యక్తుల జోక్యం చికాకును సృష్టిస్తుంది. తలనొప్పి, కంటికి సంబంధించిన అనారోగ్యాలు, నిర్లక్ష్యం చేయరాదు. ఆరోగ్య, వాహన విషయాలు జాగ్రత్త. జ్ఞాపకశక్తి తగ్గుతుంది, మరిన్ని మంచి ఫలితాలు సత్యనారాయణ స్వామి ఆరాధన మంచిది.

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

## డా. ఈడ్పుగంటి పద్మజారాణి

9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com



